# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




సోనియా గాంధీ పట్ల తెలంగాణలోని అన్ని పార్టీలు కృతజ్ఞతతో ఉండాలి

2


సంపుటి:02 | సంచిక:98 | శనివారం | నవంబర్ 30, 2024 | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Kadapa, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# రవాణా మూలాలపై ఉక్కు పాదం మోపాలి



## కాకినాడ పోర్టు ద్వారా తరలిపోతున్న రేషన్ బియ్యం పై ఉప ముఖ్యమంత్రి పరిశీలన

సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





కాకినాడ పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్,సివిల్ సప్లై డీ ఎస్ ఓ ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా క్షేత్ర స్థాయి లో పరిస్థితులు అలా లేవని ఆగ్రహం

ప్రజాభూమిప్రతినిధి, కాకినాడ

అసలు ఈ రవాణా మూలాలపై ఉక్కు పాదం మోపాలని కొంత మంది అధికారుల వలన మొత్తం వ్యవస్థ కే చెడ్డ పేరు వస్తుందని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కాకినాడ పోర్టు నుంచి ఇంత పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ఈ అక్రమ రవాణా ను ఆపాలని ఎంత ప్రయత్నించినా ఆగటం లేదంటే అసలు దోషులకు కఠినమైన శిక్షలు అమలు చేయాలని లేకుంటే ప్రజలకు కూటమి ప్రభుత్వం పై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని పవన్ కళ్యాణ్ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు కొండబాబు తో ప్రస్తావించారు అసలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సంబందిత శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్ ఇంకా అనేక ప్రభుత్వ శాఖల అధికారులు ఈ అక్రమ రేషన్ బియ్యం అరికట్టాలని ప్రయత్నిస్తుంటే జిల్లా సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ రాకపోవడంతో పవన్ అసహనం వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పోలీసులు సమయమనంతో అక్రమ రవాణా అరికట్టాలని లేకుంటే సంబంధిత అధికారులు భాధ్యత వహిం చాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఈ పర్యటన లో పవన్ కళ్యాణ్ తో పాటు , పౌర సరఫరాల శాఖ డైరెక్టర్, తుమ్మల పద్మజ, కడలి ఈశ్వరి, తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు.కాకినాడ పోర్ట్ ద్వారా బియ్యం అక్రమ రవాణాలో ఎవరు ఉన్నా, రేషన్ బియ్యం ఇష్టానుసారం బయటకు తరలిస్తున్న వారు ఎంత వారైనా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అక్రమ రేషన్ బియ్యం యథేచ్ఛగా షిప్ నుంచి తరలిపోతుంటే ఏం చేస్తున్నారని జిల్లా అధికారులు, పోర్టు అధికారులను ఆయన ప్రశ్నించారు. పశ్చిమ ఆఫ్రికా దేశాలకు అక్రమంగా బియ్యం తరలించేందుకు సిద్ధంగా ఉన్న బార్జ్ లో 1064 టన్నుల బియ్యం సంచులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మనోహర్ కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా అంశంపై వివరించారు.



మిగతా 2లో

# చంద్రబాబు బెయిల్ రద్దుపై విచారణ వాయిదా

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు బెయిల్

హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో ఏపీ సీఐడీ పిటిషన్



న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలనే పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో హైకోర్టు తీర్పును గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ సీఐడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.<

ప్రభుత్వం తరపున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గి వర్చువల్ గా వాదనలు వినిపించారు. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ తాము దాఖలు చేసిన పిటిషన్ పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు తెలిపారు. తాను ఢిల్లీలో లేనని... విచారణకు స్వయంగా హాజరు కావాలనుకుంటున్నానని, జనవరి వరకు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో తదుపరి విచారణను జనవరి రెండో వారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా నేరమే: ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ






ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:- గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్)ని ఏపీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈగల్ చీఫ్ గా ఆకే రవికృష్ణను నియమించారు. మీడియాతో రవికృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా నేరమేనని చెప్పారు. డ్రగ్స్, గంజాయి నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తెలిపారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ (NDPS) చట్టం ఎంత కఠినమైనదో అందరికీ తెలియాలని చెప్పారు. ఈ కేసుల్లో దోషులుగా తేలితే ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు శిక్షలు ఉన్నాయని తెలిపారు. రూ. 2 లక్షలకు పైగా జరిమానా విధించే అవకాశముందని చెప్పారు. ఈ చట్టం కింద విద్యార్థిపై కేసు నమోదైతే అతడికి చాలా నష్టం జరుగుతుందని అన్నారు.

# డిసెంబర్ 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం

## స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులకు మంత్రి లోకేష్ లేఖ







ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డిసెంబర్ 7న నిర్వహించే స్కూల్ విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశానికి సిద్దంగా ఉండాలని.. ఈ మేరకు అందరికి ఆహ్వానం పలుకుతూ లేఖ రాశారు. ఈ మెగా సమావేశానికి ప్రజాప్రతినిధులతో పాటుగా దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థలను ఆహ్వానిస్తున్నాము అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యావ్యవస్థకు అతి పెద్ద పండుగగా డిసెంబర్ 7న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావే శాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ మెగా సమావేశం పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా అందరూ హాజరుకావాలని కోరారు లోకేష్.లోకేష్ లేఖలో.. 'అందరికీ నమస్కారం. పాఠశాల విద్యావ్యవస్థకే అతి పెద్ద పండుగగా రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీన నిర్వహించనున్న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం (PTM)లో పాల్గొని విజయవంతం చేస్తారని కోరుతున్నాను. ఈ సమావేశం పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిని నిర్మిస్తుంది. ఎడ్యుకేట్, ఎంగేజ్, ఎంపవర్ లక్ష్యాలతో దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి డిసెంబర్ 7న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయించాం.


మిగతా 2లో

# రితేశ్వరి ఆత్మహత్య కేసును కొట్టేసిన గుంటూరు జిల్లా కోర్టు

-2015లో వరంగల్‌కు చెందిన రితేశ్వరి ఆత్మహత్య

-న్యాయం కోసం తొమ్మిదేళ్లుగా పోరాడుతున్న తల్లిదండ్రులు

-ప్రాసిక్యూషన్ నిరూపించలేకపోయిందని కేసును కొట్టేసిన కోర్టు



2

# అబద్ధాలను అందంగా అల్లడంలో మాజీ సీఎంకు ఆస్కార్ ఇవ్వాలి..





-మరోసారి సెకీ ఒప్పందం విషయమై 'ఎక్స్' వేదికగా జగన్‌పై షర్మిల విమర్శలు

-అదానీ వల్ల ఆర్థికంగా లబ్ధి పొందలేదని బైబిల్ మీద ప్రమాణం చేయాలంటూ సవాల్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. అబద్ధాలను అందంగా అల్లడంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌కి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని షర్మిల వ్యాఖ్యానించారు. శాలువాలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. “2021 మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ 2.49 పైసలకు కొన్నందుకు శాలువాలు కప్పాలా ? అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50 పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు

మిగతా 2లో

# జగన్ నిజాన్ని ఒప్పుకోకుండా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు

జగన్-అదానీ అంశంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందన



# సంక్రాంతి తరువాత జిల్లాల పర్యటన



పార్టీ శ్రేణులకు వైయస్.జగన్ దిశా నిర్దేశం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

సంక్రాంతి తరువాత జిల్లాల పర్యటన ఉంటుంది అని జగన్ కీలక ప్రకటన చేసారు. ప్రతి బుధవారం, గురువారం జిల్లాల్లోనే పడుకుంటా అని తెలిపారు. వైసీపీ కీలక నేతలతో సమావేశం నిర్వహించారు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం 3 నియోజకవర్గాలు, గురువారం 4 నియోజకవర్గాల కార్యకర్తలతో సమావేశమవుతా అంటూ కీలక ప్రకటన చేశారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. ప్రతి పార్లమెంటులో బస చేస్తానని..పూర్తిగా కార్యకర్తలకే సమయం కేటాయిస్తా అంటూ వైఎస్ జగన్ తెలపడం జరిగింది.

మిగతా 2లో

## సోనియా గాంధీ పట్ల తెలంగాణలోని అన్ని పార్టీలు కృతజ్ఞతతో ఉండాలి: పొన్నం ప్రభాకర్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
దశాబ్దాల కల అయిన తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పట్ల రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కృతజ్ఞతతో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హన్మకొండ జిల్లాలోని కొత్తకొండ వీరభద్రస్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ఇవ్వాలనే దృఢసంకల్పం సోనియా గాంధీకి లేకుంటే రాష్ట్రం వచ్చేదా అని ఈరోజు దీక్షా దివస్ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఆలోచించాలన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు జరిగాయని, ఎంతోమంది బలిదానం చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యయుతంగా ఆరోజు పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పెట్టినట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పాటును కించపరుస్తూ ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యలు చేశారని, దీనిని రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు ఖండించడం లేదో చెప్పాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్నారన్నారు.

# రవాణా మూలాలపై ఉక్కు పాదం మోపాలి

మొదటిపేజీ తరువాయి
రెండు రోజుల క్రితం కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆధ్వర్యంలో సముద్రం లోపల సుమారు 9 నాటికల్ మైళ్ళ దూరంలో రవాణాకు సిద్ధమై వెళుతున్న స్టెల్లా ఎల్ పనామా షిప్ లో పట్టుబడిన 640 టన్నుల బియ్యంను స్వయంగా వెళ్లి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. ఇటీవల పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ ఆధ్వర్యంలో అక్రమ బియ్యం తరలింపును అడ్డుకొని అధికారులు పోర్టులోనే బియ్యాన్ని ఉంచారు. కాకినాడ పోర్ట్ నుంచి ఇంత భారీగా బియ్యం రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై పవన్ మండిపడ్డారు. ప్రతిసారి ప్రజాప్రతినిధులు నాయకులు వచ్చి బియ్యం అక్రమ రవాణా ఆపితేగాని ఆపలేరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాకినాడ ఎమ్మెల్యే కొండబాబుకి చురకలు అంటించారు. మీరు కూడా కాంప్రమైజ్ అయితే ఎలా, మనం పోరాటం చేసింది దీని కోసమేనా అంటూ ప్రశ్నించారు. మీరు సరిగా ఉంటే పోర్ట్ లోకి రైస్ ఎలా వస్తుందని అడగడంతో స్థానిక ఎమ్మెల్యే వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు.

**సముద్రంలో ప్రయాణించిన డిప్యూటీ సీఎం**

రేషన్ బియ్యం పట్టుబడిన స్టెల్లా ఎల్ నౌక వద్దకు సముద్రంలో ప్రత్యేక బోట్ లో పవన్ కళ్యాణ్ పర్యటించారు. నౌకలో ఉన్న 38 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఎవరు సరఫరా చేశారని అధికారులను ఆయా ఆరా తీశారు.పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్, సివిల్ సప్లై డీ ఎస్ ఓ ప్రసాద్ పై సీరియస్ అయ్యారు. ప్రభుత్వం సీరియస్ గా ఉన్నా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అలా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిపార్ట్మెంట్ లు ఫెయిల్ అవుతున్నాయని మండిపడ్డారు. పోర్ట్ కి రేషన్ రైస్ వస్తుంటే పోలీస్ డిపార్ట్మెంట్ ఏమి చేస్తుందని ప్రశ్నించగా అధికారులు నీళ్లు నమిలారు. స్వయంగా మంత్రి వచ్చి చెప్పిన సీరియస్ నెస్ లేదని ఫైర్ అయ్యారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు ఉంటాయని పవన్ వార్నింగ్ ఇచ్చారు.

# డిసెంబర్ 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం

మొదటిపేజీ తరువాయి
ఇందులో వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ.. సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకూ ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా.. మీ, మీ పరిధి పాఠశాలలు, మీ సమీప స్కూళ్లలో జరిగే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అన్నారు.'ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చు. పిల్లల సమస్యలు, అభ్యసనా సామర్థ్యాలు, క్రీడలు, కళలు పట్ల ఆసక్తులను టీచర్ ముందుంచి వారిని మరింతగా ఆయా అంశాల్లో పరిణతి సాధించేలా ప్రోత్సహించవచ్చు. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచడం.. విద్య నేర్చుకునే పిల్లలు, వారి తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడం అనేది మన ప్రభుత్వం లక్ష్యం. పేరెంట్-టీచర్ మీటింగ్‌కు హాజరయ్యే ప్రజాప్రతినిధులు అందరూ ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నా.. మీ పార్టీ జెండాలు. కండువాలు, రంగులు వేసుకుని రావొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, పాఠశాలల అభివృద్ధికి దోహదపడే పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా డిసెంబర్ 7న జరగబోయే మెగా పేరెంట్- టీచర్ మీటింగ్‌లో భాగం కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ అందరికీ ఇదే నా ఆత్మీయ ఆహ్వానం' అంటూ లేఖలో పేర్కొన్నారు మంత్రి నారా లోకేష్.డిసెంబర్ 7న జరిగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పాల్గొంటున్నారు. బాపట్లలో జరిగే కార్యక్రమానికి హాజరవుతారు. గతంలోనే ఈ సమావేశాన్ని నిర్వహించాలని భావించారు.. కానీ వాయిదా పడింది. చివరికి డిసెంబర్ 7న ముహూర్తం ఫిక్స్ చేసింది ప్రభుత్వం. ఈ మేరకు స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్ని ఆహ్వానిస్తూ లేఖ రాశారు.

# అబద్ధాలను అందంగా అల్లడంలో మాజీ సీఎంకు ఆస్కార్ ఇవ్వాలి..

మొదటిపేజీ తరువాయి
మీకు సన్మానాలు చేయాలా? అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా ? ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు ? రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు ? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా ? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా ? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి గారు సమాధానం చెప్పాలి.నిజమే.. అదానీతో మీ ఒప్పందం రాష్ట్రంలోనే కాదు అంతర్జాతీయంగా చరిత్ర. అదానీ కలవడం ఒక చరిత్ర. రూ.1750 కోట్లు నేరుగా ముఖ్యమంత్రికి ముడుపులు ఇవ్వడం చరిత్ర. ఎవడు కొనేందుకు ముందుకు రాని విద్యుత్‌ను బంపర్ ఆఫర్‌గా ప్రకటించుకోవడం చరిత్ర. గంటల్లోనే క్యాబినెట్ పెట్టడం చరిత్ర. ప్రజా అభిప్రాయం లేకుండా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చరిత్ర. అదానీ కోసం అన్ని టెండర్లు రద్దు చేయడం చరిత్ర. ఒక వ్యక్తి స్వప్రయోజనాల కోసం ఏపీ రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.1.67 లక్షల కోట్ల భారాన్ని మోపడం చరిత్ర. ప్రపంచం మొత్తం ఇప్పుడు తమరి అవినీతి గురించి మాట్లాడుకోవడం మీ గొప్ప చరిత్ర. భూగోళం అవినీతి పరుల జాబితాలో మీపేరు చేరడం మీకు పెద్ద చరిత్ర.అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన రిపోర్ట్ లో నాపేరు ఎక్కడుందని బుకాయించే జగన్... ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్ అంటే ఆనాడు మీరు కారా.. ఆ కుర్చీలో మీరు కాకుండా మిమ్మల్ని నడిపించే వాళ్లు కూర్చున్నారా..? ఇదేం ఆఫ్ బేస్ట్ నాలెడ్జ్ ? ఇదేం అహంకారపు తిరస్కరణ సమాధానం..? మీరు అవినీతి చేశారని చెప్పింది మేము కాదు. అమెరికా అధికారిక దర్యాప్తు సంస్థలు ఎఫ్‌బీఐ, ఎస్ఈసీ స్వయంగా రిపోర్ట్ ఇచ్చాయి. సోలార్ పవర్ ఒప్పందాల్లో రూ.1750 కోట్లు ఏపీ చీఫ్ మినిస్టర్‌కి ఇచ్చారని తమ దర్యాప్తు లో కుండబద్దలు కొట్టాయి. ముడుములు ముట్టాకే ఒప్పందాలు చేసుకున్నారని ఓ వంద పేజీల రిపోర్ట్ కూడా ఇచ్చాయి. వివిధ సోర్స్ ల నుంచి సాక్ష్యాలు, ఆధారాలు సమీకరించాం అని రిపోర్ట్ లో స్పష్టంగా పేర్కొన్నాయి.గత టీడీపీ ప్రభుత్వం ఎక్కువ ధరకు పీపీఎల్ చేసుకుందని, రూ.35వేల కోట్ల భారం వేసిందని చెప్పే మీరు..అధికారంలోకి వచ్చాక గాడిదలు కాశారా ? టెండర్లు రద్దుతో ఎందుకు సరిపెట్టారు ? ఎందుకు విచారణ జరిపించలేదు ? లాంగ్ స్టాండ్ ఒప్పందాలతో నష్టమని తెలిసి అదానీకి 25 ఏళ్లు రాష్ట్రానికి తాకట్టు పెట్టినప్పుడే మీకెంత ముట్టాయో అర్థమవుతోంది. గంగవరం పోర్టును అడ్డికి పావుసేరు లెక్కన రూ.640 కోట్లకే అమ్మినప్పుడే మీ ముడుపుల బంధం ఏపాటితో తెలిసిపోయింది. రాష్టాన్ని బ్లాంక్ చెక్కులా అదానీకి కట్టబెట్టినప్పుడే మీ వాటాల సంగతి తేలిపోయింది. నిజంగా అదానీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి లేకుంటే, అదానీతో రహస్య ఒప్పందాలు జరగకుంటే, అమెరికా దర్యాప్తు సంస్థలు మీ మీద తప్పుడు ఆరోపణలు చేసి ఉంటే, మీరు అదానీ వల్ల ఆర్థికంగా లబ్ధి పొందలేదు అని బైబిల్ మీద ప్రమాణం చేయండి. దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి ఈ సవాల్‌ను స్వీకరించాలి" అని షర్మిల ట్వీట్ చేశారు.

# శివ కేశవుల కటాక్షంతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలి





-పవిత్ర కార్తీక మాసంలో రుద్రయాగం నిర్వహించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు
-హాజరైన టీటీడీ బోర్డు మెంబర్ జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు

ప్రజాభూమి జగ్గంపేట
జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయాల వద్ద కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు నవీన్ తనయుడు అనీష్ నెహ్రూ పవిత్ర కార్తీక మాసం చివరి దశకు చేరుకోవడంతో మాస శివరాత్రి పురస్కరించుకుని శుక్రవారం ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచా మృతా భిషేకం నిర్వహించి రుద్రాభిషేకం, రుద్ర యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు హాజరై రుద్రయాగం తిలకించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ శివ కేశవుల కటాక్షంతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ కార్తీక మాసం తొలిరోజు మా తండ్రి జ్యోతుల నెహ్రూ ప్రారంభించిన మహా రుద్రాభిషేకం నెల రోజుల నుండి ప్రతిరోజు ఒక జంట పీటలపై కూర్చుని ఈరోజు ఈ యొక్క పూజా కార్యక్రమాలు మా దంపతులు నిర్వహించామని ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కూడా ఎప్పుడు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, తోట సర్వారాయుడు సునీత దంపతులు, చెక్కపల్లి అన్నపూర్ణమ్మ, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జగన్ నిజాన్ని ఒప్పుకోకుండా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
జగన్ రెడ్డి... అదానీ విద్యుత్ కుంభకోణం కేసులో మొగుడ్ని కొట్టి మొగసాలకెక్కినట్లుగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన రెండు లక్షల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ రెడ్డి... నిజాన్ని ఒప్పుకోకుండా... తానేదో తక్కువ ధరకు ఒప్పందం చేసుకున్నానని, అందుకు తనకు బిరుదులు, అవార్డులు కూడా ఇవ్వొచ్చంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

"జగన్ రెడ్డికి నిజంగానే అవార్డులు, బిరుదులు ఇవ్వొచ్చు. తన అవినీతి సామ్రాజాన్ని అంతర్జాతీయ స్తాయికి తీసుకెళ్లి ప్రపంచ స్థాయిలో అవినీతి పరుడిగా పేరు సంపాదించినందుకు 'ఇంటర్నేషనల్ క్రిమినల్' అనే అవార్డు ఇవ్వొచ్చు. ప్రజా రాజధాని అమరావతి పై హామీని తుంగలో తొక్కినందుకు, హామీలు ఇచ్చి ప్రజలను మోసిగించినందుకు 'నమ్మక ద్రోహి' అనే అవార్డు కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఆర్థిక నేరగాడిగా జైలు శిక్ష అనుభవించి దేశంలోనే అందరి కన్నా ఎక్కువ కాలం బెయిల్ పైన బయట ఉన్న వ్యక్తిగా ' బెయిల్ పక్షి' అనే బిరుదు ఇవ్వాల్సిందే.

పదే పదే అబద్ధాలు చెబుతూ... చెయ్యని, చేయలేని గొప్పలు చెప్పుకునే జగన్ రెడ్డికి 'పిట్టల దొర' టైటిల్ కరెక్ట్ గా సెట్ అవుతుంది. సిగ్గు లజ్జా ఉన్న ఏ వ్యక్తి కూడా చేయని విధంగా సొంత చెల్లెళ్లనే రోడ్ల మీదకు ఈడ్చి వారి పరువు తీసే లాగా సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టించి, వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడినందుకు 'ఆంధ్ర భ్రష్ట రత్న' అవార్డు ఇవ్వొచ్చు.

తన ఐదేళ్ల పాలనలో హత్యలు, దాడులతో హడలెత్తించినందుకు 'నరరూప రాక్షసుడు' బిరుదు సరిగ్గా సరిపోతుంది" అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# రితేశ్వరి ఆత్మహత్య కేసును కొట్టేసిన గుంటూరు జిల్లా కోర్టు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-నాగార్జున యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ విద్యార్థిని రిషితేశ్వరి ఆత్మహత్య కేసులో గుంటూరు జిల్లా కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ నేరం నిరూపించలేకపోయిందన్న న్యాయస్థానం.. కేసును కొట్టివేసింది. 9 ఏళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన విచారణలో శుక్రవారం గుంటూరు జిల్లా కోర్టు.. తుది తీర్పు వెల్లడించింది. అయితే ఈ కోర్టు తీర్పుపై రిషితేశ్వరి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాసిక్యూషన్ సరైన ఆధారాలు సమర్పించలేదని కోర్టు పేర్కొన్న నేపథ్యంలో.. రిషితేశ్వరి ఆత్మహత్య లేఖను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని ప్రశ్నించారు.తెలంగాణలోని వరంగల్ జిల్లాకు చెందిన రిషితేశ్వరి.. గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కోర్సు చదివేది. అయితే యూనివర్సిటీలోని ర్యాగింగ్, వేధింపుల కారణంగా 2015 జులై 14వ తేదీన ఆమె ఆత్మహత్య చేసుకుంది. ర్యాగింగ్ తట్టుకోలేక తాను ప్రాణాలు తీసుకుంటున్నట్లు సూసైడ్ నోట్‌లో రిషితేశ్వరి వెల్లడించింది. అయితే రిషితేశ్వరి ఆత్మహత్య ఘటన అప్పట్లో రెండు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం రేపింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పెదకాకాని పోలీసులు.. దర్యాప్తు చేశారు. ఈ కేసు గురించి.. గుంటూరు కోర్టులో 9 ఏళ్లపాటు విచారణ కొనసాగింది. సుదీర్ఘ విచారణ తర్వాత శుక్రవారం కోర్టు తుది తీర్పు వెలువరించింది.అయితే సూసైడ్ లెటర్ ఆధారంగా పోలీసులు పలువురు నిందితులను అరెస్ట్ చేశారు. ఇక ఈ 9 ఏళ్ల పాటు జరిగిన ఈ కేసులు విచారణ కొనసాగింది. సరైన సాక్షాలు లేని కారణంగా రిషితేశ్వరి ఆత్మహత్య కేసును కొట్టివేస్తున్నట్లు గుంటూరు కోర్టు జడ్జి తెలిపారు. మరోవైపు.. రిషితేశ్వరి ఆత్మహత్య కేసును గుంటూరు కోర్టు కొట్టివేయడంపై ఆమె తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సాక్ష్యాలు లేకపోతే రిషితేశ్వరి సూసైడ్ లేఖను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ కేసులో దాదాపు 170 మంది సాక్షులు ఉన్నారని వారు తెలిపారు. ఈ కేసులో తమకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను కలుస్తామని చెప్పారు. తమకు పైకోర్టులకు వెళ్లే ఆర్థిక స్థోమత లేదని.. ప్రభుత్వమే సహాయం చేయాలని కోరారు. ఈ కేసులో తమకు న్యాయం జరగకపోతే మరణమే శరణ్యమని రిషితేశ్వరి తల్లిదండ్రులు తెలిపారు.

# సంక్రాంతి తరువాత జిల్లాల పర్యటన

మొదటిపేజీ తరువాయి
ప్రస్తుతం కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు నడుము కడతానని తెలిపారు. అడుగడుగునా చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని కూడా వ్యాఖ్యానించారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. కేసులు పెడుతున్నారని ఎవరు భయపడకూడదని... కోరారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. కచ్చితంగా కార్యకర్తలకు అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయిన పరిస్థితి కనిపిస్తోంది.దొంగకేసులు పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ఎవరైనా విమర్శిస్తూ పోస్టింగులు పెట్టినా, ఫార్వార్డ్ చేసినా కూడా కేసులు పెడుతున్నారు. ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూస్తు న్నారని కూటమి పాలనపై మాజీ సీఎం వైయస్.జగన్ ధ్వజమెత్తారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కృష్ణా జిల్లా నేతలతో వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు.ఉమ్మడి కృష్ణా జిల్లాకు సంబంధించిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మేయర్లందరితో సమావేశం జరుపుకోవడం సంతో షంగా ఉంది.రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయన్నది మీ అందరికీ తెలిసిన విషయ మే. ఎంపీపీలపరంగానూ, జడ్పీటీసీలపరంగానూ, మేయర్ల పరంగా జరిగిన స్థానిక సంస్థలకు సంబందించిన ఎన్నికల్లో మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. 46 చోట్ల ఎన్నికలు జరిగితే 44 జడ్పీటీసీ స్థానాల్లో మన పార్టీ గెలిచింది. ఎంపీపీలు, ఎంపీటీసీల స్థానాల్లో కూడా దేవుడి దయతో గొప్ప విజయాన్ని అందుకున్నాం.ఇవాళ స్థానిక సంస్థల్లో ఎక్కడ చూసినా మనమేం కనిపిస్తాం. అయినా జనరల్ బాడీ మీటింగ్ ఎక్కడ జరిగినా మనకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ప్రజలకు మంచి చేశాం కాబట్టి.. మాకు ఓటు వేయండి అని అడిగే పరిస్థితి తెలుగుదేశం పార్టీకి లేదు. ఎక్కడ చూసినా వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయిన పరిస్థితే కనిపిస్తోంది. మన ప్రభుత్వానికి, చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి మధ్య ఇప్పటికే ప్రతి ఇంట్లో పోలిక మొదలైంది.మన ప్రభుత్వ హయాంలో ఎలా ఉండేది, ఈ ఆరు నెలల కాలంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలా పనిచేస్తుంది అన్న చర్చ ప్రతి ఇంట్లో నడుస్తుంది.

మనం చెడు చేసి ప్రతిపక్షంలో కూర్చోలేదు. మీరంతా ప్రజాప్రతినిధులుగా ఎన్నికలప్పుడు తిరిగినవాళ్లే. ప్రతి ఇంటికి, గడప గడపకూ మనం వెళ్లినప్పుడు ఏ ఇంటికి వెళ్లినా చిక్కటి చిరునవ్వుతోనే ప్రజలు అక్కున చేర్చుకున్నారు. కారణాలు ఏమైనా కానీ ఎన్నికలకు వచ్చేసరికి మనం అనుకున్న ఫలితాలు రాలేదు. మనందరికి తెలిసిన విషయం ఏమిటంటే... జగన్ కుటుంబానికి అంతా మేలు చేశాడు. కానీ చంద్రబాబునాయుడు మాత్రం ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికీ మేలు చేస్తానని చెప్పాడు. కాబట్టి ఆ ప్రలోభాలకు మొగ్గు చూపిన పరిస్థితులు మనం చూశాం. చాలా మంది నాతో కూడా చెప్పారు. మనం కుటుంబం మొత్తాన్ని ఒకటిగా చేసి మంచి చేశాం. మనం అబద్దాలు చెప్పలేదు. మనం చేయగలిగింది మాత్రమే చెప్పాం. వాళ్లు మాత్రం ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ఎవరు కనిపించినా అబద్దపు హామీలు చెప్పారు. ఇద్దరు పిల్లలు కనిపిస్తే... నీకు రూ.15వేలు, నీకు రూ.15వేలు అని, తల్లులు కనిపిస్తే నీకు రూ.18వేలు అనే మాటలు, కాస్త పెద్ద వయస్సులో 50 ఏళ్లు దాటిన అమ్మలు, అత్తలు కనిపిస్తే నీకు రూ.48వేలు అని, ఆ ఇంట్లోంచి ఉద్యోగం వెతుక్కుంటున్న 20 ఏళ్ల పిల్లవాడు కనిపిస్తే నీకు రూ.36వేలు అని, అదే ఇంట్లోంచి రైతు బయటకు వస్తే నీకు రూ.20వేలు అని చెప్పే పరిస్థితి చూశాం. ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఇవన్నీ జరగబోతున్నాయని ప్రలోభాలు పెట్టిన నేపథ్యంలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్న పరిస్థితులు. సాధ్యం కాని హామీలని, అవి సాధ్యం కాదని తెలిసినా హామీలిస్తూ తెలుగుదేశం పార్టీ వాళ్లు ప్రచారం చేస్తున్నారు, ప్రతి ఒక్కరినీ చెడగొట్టే కార్యక్రమం చేస్తున్నారని నా దగ్గరకు వచ్చి చాలా మంది చెప్పారు. అబద్దాలు చెప్పడం మనకు చేతగాదు. అతి నిజాయితీ, అతి మంచితనం మనకున్న సమస్యలు... కానీ ఇదే రేపు మళ్లీ మనల్ని అధికారంలోకి తీసుకొస్తుంది.కారణం జగన్ ఇవన్నీ చేయగలిగాడు.. చంద్రబాబునాయుడు వీటికన్నా ఓ రెండుమూడింతలు ఎక్కువ చెబుతున్నాడు, అదీ మోడీగారితో కలిసి వస్తున్నాడు చేయగలుగుతాడేమోనని ఆశపడ్డారు. మన పరిపాలనకాలంలో మనం ఇంత చక్కగా బటన్లు నొక్కాం కాబట్టి చంద్రబాబు కూడా చేస్తాడేమోనన్న అన్నఆశ ప్రజలకు కలిగింది. దానివల్ల 10శాతం మన ఓటు బ్యాంకు తగ్గింది. కానీ ఆరునెలలు తిరక్క మునుపే ఇవాళ పరిస్థితి చూస్తే.. ప్రతి ఇంట్లో ఒకటే చర్చ జరుగుతోంది. జగన్ కనీసం పలావు అన్నా పెట్టేవాడు. చంద్రబాబునాయుడు బిర్యానీ పెడతానన్నాడు. తీరా చూస్తే పలావు పోయింది, బిర్యానీ పోయిందనే పరిస్థితి చర్చ జరుగుతోంది. పథకాలమీద చర్చ ఇలా ఉంటే.. మరోవైపున ప్రతి వ్యవస్థ కుప్పకూలిపోతుంది. ఫీజులు ఇవ్వక పిల్లలు కాలేజీలకు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు. జనవరి నుంచి ఫీజులు పెండింగ్. మన హయాంలో ప్రతి త్రైమాసికం అయిన వెంటనే ఒక నెల ఇనెన్ఫెక్షన్ కి తావుచ్చి.. మరసటి నెల ఇచ్చే పరిస్థితి. అంటే జనవరి, ఫిబ్రవరి, మార్చికి సంబంధించిన ఫీజులు ఏప్రిల్లో వెరిఫికేషన్ చేసి మే నెలలో మన హయాంలో ఇచ్చాం. కానీ ఇవాల చూస్తే జనవరి, ఫిబ్రవరి, మార్చి క్వార్టర్, ఏప్రిల్, మే, జూన్ క్వార్టర్, జూలై, ఆగష్టు, సెప్టెంబరు క్వార్టర్ ఇక అక్టోబరు, నవంబరు, డిసెంబరు ఈ జనవరి నాటికి సంవత్సరం ఫీజులు పిల్లలకు ఇవ్వని పరిస్థితి కనిపిస్తోంది. ఒక్క ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలే రూ.2,800 కోట్లు. మన హయాంలో ప్రతి ఏప్రిల్లో వసతి దీవెన రూ.1100 కోట్లు ఇచ్చేవాళ్లం. అది కూడా బకాయిలు. వ్యవస్థని నడిపించే ఈ కార్యక్రమాలు కుప్పకూలుతున్న పరిస్థితి నెలకొందన్నారు.

ప్రజాభూమి

అన్నమయ్య జిల్లా తిరుపతి

## టాస్క్ ఫోర్సు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎండీ షరీఫ్

ప్రజాభూమి,చంద్రగిరి:



ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎఎస్టీఎఫ్) డీఎస్పీగా ఎండీ షరీఫ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్ పి ఎల్.సుబ్బారాయుడును కలుసుకున్నారు. తరువాత టాస్క్ ఫోర్సు ఎస్ పి పీ.శ్రీనివాస్ తో సమావేశమయ్యారు. శ్రీనివాస రెడ్డి ఇది వరకు కడప టౌన్ డీఎస్పీగా పని చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఒంటిల్లునివాసిపద్మావతమ్మ కనబడుటలేదని పాకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..!

ప్రజాభూమి,చంద్రగిరి



చంద్రగిరి నియోజకవర్గంపరిధిలోని పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ రామిరెడ్డిగారి ఇండ్లు,ఒంటిల్లు నివాసి పద్మావతమ్మ కనబడుట లేదని మనవడు జయచంద్ర నాయుడు పాకాల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఫిర్యాదు చేశారు.మనవడు జయచంద్ర నాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేము వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నామని,నవంబరు 26వ తేదీ మంగళవారం ఉదయం సుమారు పది గంటల నుండి నానమ్మ బి.పద్మావతమ్మ(91) ఇంటికి రాలేదు.మేము చుట్టుపక్కల పరిసరాలలోనూ,బంధువుల ఇండ్లలోను విచారించిన కనబడలేదు.పాకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాము.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పై ఫోటోలో ఉన్న ఆమె ఆచూకీ తెలిసిన వెంటనే పాకాల పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

## కడుపునొప్పి తాళ లేక వ్యక్తి ఆత్మహత్య..!

ప్రజాభూమి, చంద్రగిరి:



కడుపు నొప్పి తాళలేక కె.మునిరత్నం నాయుడు (76సం.లు) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కె.మునిరత్నం నాయుడు తరచూ కడుపునొప్పి తో బాధపడేవాడు. కడుపునొప్పి తీవ్రం కావడంతోఈనెల 27 వ తేదీన పురుగులు మందు తాగి బైపాస్ రహదారిలోనాగాలమ్మ ఆలయ సమీపంలో బెంచ్ పై వాంతులు చేసుకొని పడి ఉన్నాడు. స్థానికుల ద్వారా సమాచారంతెలుసుకున్నమునిరత్నం నాయుడు భార్య సుశీలమ్మ నాగాలమ్మ ఆలయం వద్దకు వెళ్లి చూడగా భర్త మునిరత్నం నాయుడు బెంచ్ పై వాంతులు చేసుకొని అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు తెలుసుకుంది. చికిత్స నిమిత్తం సుశీలమ్మ భర్త మునిరత్నం నాయుడు ను108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రిలో చేర్పించింది. చికిత్స పొందుతూశుక్రవారం మధ్యాహ్నం 2.37 గం.ల సమయంలో మునిరత్నం నాయుడు చనిపోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. కుమార్తె లక్కలపూడి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాకినాడ పోర్టు పై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి పౌరసంక్షేమసంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

యాక్షన్ వన్ టు త్రీ అన్నట్టుగా కాకినాడ పోర్టులో ట్రాఫిక్ పోలీస్ తరహాలో తనిఖీలు చేసినంత మాత్రాన ఆనకొండలా తయారైన ప్రపంచ మాఫీయా స్థాయి అక్రమరవాణా ఆగిపోదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతారాహిత్యం తీవ్రంగా వుండడం వలననే కాకినాడ పోర్టు అపఖ్యాతి పాలవుతూ ఇక్కడి ఎగుమతులు గుజరాత్ కాండ్లా పోర్టు కు తరలిపోతున్న పరి స్థితి ఏర్పడిందన్నారు. సిటీ ఎమ్మెల్యేని డి ఎస్ పి ని సివిల్ సప్లైస్ డి ఎస్ వో లను చిన్న బుచ్చుతూ కాంప్రమైజ్ అయితే ఎలా అని ప్రశ్నిస్తే సరిపోదన్నారు. ఎందుకు కట్టడి చేయడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రధాన మంత్రిని ప్రశ్నించాల న్నారు. ఏడాదిన్నర కాలంగా కాకినాడ పోర్టు పై డ్రగ్స్ అక్రమ బియ్యం ఎగుమతి పేరిట పొలిటికల్ బదనామ్ తీవ్రతరంగా జరుగు తున్న పరిస్థితి వుంద న్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత యాక్షన్ వన్ టు త్రీ తనిఖీలు పత్రికా ప్రకట నలు మీడియా ప్రచారం మినహా ఎవరు దోషుల న్నది నిర్ధారణ లేకుండా శిక్షలు లేకుండా ప్రహస న ప్రాయం అవుతున్న దన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన బందోబస్తు ప్రణాళిక నిర్వహించక పోవడం వలననే కాకినాడ పోర్టు అధోగతి పాలవుతున్న దుస్థితిని తొలగించాల న్నారు. కాకినాడ పోర్టు పై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పోర్టు పై వున్న ఆరోపణలు ఈనాటివి కావని దశాబ్దాల కాలంగా కొనసాగుతున్నాయని వీటిని నివృత్తి చేయా లని నియంత్రణ చేయాలని పోర్టు ప్రగతి దెబ్బతినకుండా డ్రగ్స్ అక్రమ బియ్యం రవాణా పై అసలు దోషులు ఎవరో ముసుగు రాజకీయం లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు తేల్చాలన్నారు.

## నేడే సాగర తీరంలో 49వ మహా కుంభాభిషేకం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ లో గత 48 ఏళ్లుగా నిర్విరామంగా కాకినాడ సాగర తీరంలో శ్రీశ్రీశ్రీ మంగళాంభిక సమేత ఆది కుంభేశ్వర స్వామి వారి 49వ మహా కుంభాభిషేకం డిసెంబర్ 1వ తేదీ ఆదివారం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు భోగిరెడ్డి తాతయ్య నాయుడు, తోట పుండరీకాక్షులు (బాబి), చిట్నీడి శ్రీనివాస్, గంగాపాత్రుని వాసు, నామన సత్య ప్రసన్నలు తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా మాట్లాడుతూ ఈ మహా కుంభాభిషేక మహోత్సవంలో భక్తుల సౌకర్యార్థం స్నాన ఘట్టం ఏర్పాటు చేయడమే కాకుండా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.కార్తీక అమావాస్య రోజున ఈ మహా కుంభాభిషేక మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించి ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఆదివారం అమావాస్య సందర్భంగా తెల్లవారుజాము నుంచే అమ్మవారు, స్వామి వార్లకు అభిషేకాలు ప్రారంభమవుతాయని బాబీ, వాసు, ప్రసన్నలు చెప్పారు.



## నేడే డిసెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్..!

### జిల్లాలో 2,64,636 మంది లబ్దిదారులకు సుమారు రూ.112.26 కోట్లు పంపిణీకి చర్యలు: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి,చంద్రగిరి:



ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లు డిసెంబర్ నెలలో పంపిణీ చేయాల్సినవి సచివాలయ సిబ్బంది ద్వారా ఈ నెల నవంబర్ 30 నే (నేడు) జిల్లాలో 2,64,636 మంది లబ్దిదారులకు సుమారు రూ.112.25 కోట్లు పంపిణీ లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీచేయనున్నట్లు పెన్షన్ల పంపిణీ ఉదయం 6గం”లనుండి ప్రారంభించాలని, ఆలస్యం అయితే తప్పకుండా చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఈ సందర్భంగా జిల్లాలో 2,64,636 మంది లబ్ధిదారులకు సుమారు రూ.112.25 కోట్లు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, హెచ్ ఐ వి వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు మరియు డప్పు కళాకారులకు రూ.3,000/- ల నుండి రూ.4,000/- వరకు పెంచడమైనదని, అలాగే వికలాంగుల పెన్షన్ లు రూ.3,000/- ల నుండి రూ.6,000/- వరకు పెంచడమైనదని, డి ఎం హెచ్ ఓ పెన్షన్ లు రూ.5,000/- ల నుండి రూ.10,000/- వరకు పెంచడమైనదని, ఇందులో శాశ్వత వికలాంగులకు రూ.5,000/-ల నుండి రూ.15,000/- వరకు పెంచడమైనదని తెలిపారు. లిడిసెంబర్ 1న ఆదివారం సెలవు దినం ఉన్నందున ముఖ్యమంత్రి సదరు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఒక రోజు ముందుగానే సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ లబ్ధిదారులకు ఈ నవంబర్ నెల 30 నే (నేటి శనివారం) పంపిణీ చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఉదయం 6గం. లకు ఎట్టి పరిస్థితుల్లోనూ పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలని, ఒక్క నిమిషం ఆలస్యం అయినా ఉపేక్షించేది లేదని, వంద శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. ఏదేని కారణంగా మిగిలిపోయిన వారికి డిసెంబర్ 2వ తేదీన మాత్రమే పంపిణి చేయాలని తెలిపారు. పెన్షన్ లబ్ధిదారులు అందరూ నవంబర్ నెల 30 న (నేడే) పెన్షన్ తీసుకోన వలెనని, బయట గ్రామాలకు వెళ్ళినవారు కూడా వారి గ్రామాలలో అందుబాటులో వుండి పెన్షన్ తీసుకొనవలెనని సంబంధిత మండల, సచివాలయ అధికారులు వారికి సమాచారం అందించి అందరూ అందుబాటులో ఉండేలా వారికి సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పెన్షన్ లబ్ధిదారులు ఎవ్వరు సచివాలయ కార్యాలయానికి రావలసిన అవసరం లేదు అని తిరుపతి జిల్లా కలెక్టర్ తెలిపారు. రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఒకేసారి మొత్తం చెల్లించాలని, పెన్షన్ తీసుకుంటున్న కుటుంబ యజమాని మరణిస్తే భార్యకు మరుసటి నెలలో వితంతు పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వ%శీ% ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. గత నవంబర్ నెల 1వ తేదీన పెన్షన్ తీసుకోని 637 మందికి ఈ నెల30 తేదీన రెండు నెలల మొత్తం (నవంబర్, డిసెంబర్’24) అందజేయబడుతుందని, వారికి సంక్షిప్త సందేశాలు, సమాచారం అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ క్రమంలోసంబంధిత ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు సదరు పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పులివర్తి నాని చొరవతోతిరుచానూరు - పూడి మధ్యలో పాడిపేటలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం..!





ప్రజాభూమి, చంద్రగిరి:

ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో తిరుచానూరు - పూడి మధ్యలోని పాడిపేట గ్రామానికి ప్రధాన సౌకర్యం కావలసిన సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభమైన విషయం సంతోషకరంగా చెప్పుకోదగినది. ఇందుకుఎమ్మెల్యే పులివర్తి నానికి, ప్రభుత్వానికి గ్రామ ప్రజలుకృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధత. పాడిపేట గ్రామ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌కు స్పందిస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గ్రామ అభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుంది.రవాణా సౌకర్యాల మెరుగుదల సిమెంట్ రోడ్డు వేయడం వల్ల గ్రామస్థులకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది. గ్రామాలు, పట్టణాలతో అనుసంధానం మరింత సులభమవుతుంది.ఆర్థిక అభివృద్ధికి దారులు రోడ్డు పనులు పూర్తయ్యాక పాడిపేట వంటి గ్రామాలలో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని, ఇది గ్రామ అభివృద్ధి వైపునకు కీలకంగా పనిచేస్తుంది.
ఎన్డీఏ కూటమి అభివృద్ధి దృక్పథం కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులు గ్రామ స్థాయిలోనూ తన ప్రభావాన్ని చూపిస్తున్నాయని ఈ ప్రాజెక్టు ద్వారా స్పష్టమవుతోంది. గతంలోఈ రోడ్డు కోసం చాలా ఏళ్ల నుంచి పాడిపేట పంచాయితీ సర్పంచ్ కూడా పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా కూడా ఫలితం దక్కలేదు. మన చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని చొరవతో రోడ్డు నిర్మాణానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రోడ్డు కార్యక్రమం మొదలైనందుకు పాడిపేట అప్పలాయగుంట ప్రయాణం చేసే ప్రజలందరూ కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారని తెలుగుదేశం పార్టీ పాడిపేట పంచాయితీ ప్రధాన కార్యదర్శి పొన్నా రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మండల సర్వసభ్య సమీక్ష సమావేశం





ప్రజాభూమి మార్కాపురం

మండల సర్వసభ్య సమీక్ష సమావేశంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పొదిలి మండలం అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజలకు చక్కని సేవలు అందించాలని కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దని వీలైనంత త్వరగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు.తదనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలుఅయిందనిగౌరవముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి వరులు పవన్ కళ్యాణ్ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు , బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రాన్ని తిరిగి బాగు చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని ఈ ఐదేళ్లు రాష్ట్రానికి పెట్టుబడుల వరద వస్తేనే రాష్ట్రం తిరిగి గాడిలో పడుతుందని అన్నారు.ఇప్పటికే ఈ ఐదు నెలల పాలనలో ఎన్డీఏ ప్రభుత్వం 150 పైగా హామీలు నెరవేర్చామని, 93% స్ట్రైక్ రేట్ తో ప్రజలు ఎన్డీఏకు పట్టం కట్టడం జరిగిందని ప్రజల రుణం తీర్చుకోవడానికి రాబోయే ఐదేళ్లు మరింత శ్రమిస్తామని అన్నారు.ఇక పొదిలి లోని చిన్న చెరువు కబ్జాదారులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకోమని, పొదిలి కి సాగర్ త్రాగునీటి నీరు అందించడానికి త్వరలో టెండర్లు ఆహ్వానిస్తామని తద్వారా పొదిలి పట్టణానికి దాగునీరు అందిస్తామని చెప్పారు. త్వరలో బేస్తవారిపేట నుండి ఒంగోలు పట్టణానికి నేషనల్ హైవే నిర్మిస్తామని పొదిలి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మించి ట్రాఫిక్ కష్టాలు తీరుస్తామని ప్రజలందరూ ఆ కార్యక్రమానికి సహకరించాలని అన్నారు.

## సమాజిక స్థలాల్లో అక్రమ కట్టడాలను అపాలి. సీపీఎం బృందం డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



తూరంగి పంచాయతీ పరిధి , అల్లూరి సీతారామరాజు కాలనీలో ఉన్న సర్వే నెంబర్ 217 / 26 లో ఉన్న సామాజిక స్థలంలో జరుగుతున్న ఆక్రమ కట్టడాలను సీపీఎం పార్టీ రూరల్ కమిటీ బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా పార్టి కన్వీనర్ తిరుమల శెట్టి నాగేశ్వరరావు మట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న పార్క్ , వాకింగ్ ట్రాక్ పనులు ఈ స్థలంలో జరుగు తుండగా మరో వెట్కపు దక్షిణం వైపుగా ఉన్న మిగిలిన సమాజిక స్థలంలో జరుగుతున్న అక్రమ కట్టడాల్ని పార్టి బృందం పరిశీలించింది. తక్షణం ఈఅక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి జోగా రమణమ్మ తో ఫోన్లో మాట్లాడగా దీనికి పంచాయతీ అనుమతులు లేని కట్టడమని ఆమె తెలియజేశారు. దీనిపై చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. చింతపల్లి అజయ్ కుమార్ మట్లాడుతూ బలహీనవర్గాలు నివశిస్తున్న ఈ కాలనీ దక్షిణం వైపు ఈ సమాజిక స్థలంలో భవిష్యత్ లో సామాజిక స్థలంలో “ ఆధునిక సామాజిక భవనం నిర్మాణాంజరిపే ప్రతిపాదనలు ఉన్నా యన్నారు. కావున పంచాయతీ అధికారులు తక్షణం ఈఅక్ర మ నిర్మాణాలను తొలగించి సమాజిక స్థలాలను కాపాడే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ బృందంలో తొట్టిపూడి రాజా , తట వర్తి సుబ్బారావు, రచ్చా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

### - బిఎస్పీ జిల్లా ప్రధానకార్యదర్శి ఖండవల్లి లోవరాజు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం పిఠాపురం పట్టణంలో బహుజన సమాజ పార్టీ జిల్లా కార్యదర్శి ఖండవిల్లి నాగరాజు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుని, విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు న్యాయం చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి, పిఠాపురం నియోజకవర్గ ఇంఛార్జి ఖండవల్లి లోవరాజు డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా కత్తులగూడెం ఎస్సీ పేట కమిటీ హాల్ నందు మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేటీకరణ చేస్తామనే ఆంశం లేవనెత్తడంతో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు సమ్మెబాట పట్టారని, అప్పటి ప్రతిపక్ష పార్టీ అయినటువంటి టిడిపి పార్టీ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేపట్టడం సరికాదని, సమ్మె చేస్తున్న ఉద్యోగులకు అండగా నిలిచి నేడు అదే ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాట మార్చి ఉద్యోగులను తప్పుద్రోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడంతో ఓట్లువేసి అధికారం అందించాకా ప్రజలను తప్పుద్రోవ పట్టించి, నేడు స్టీల్ ప్లాంట్ అమ్మే ఆలోచన విరమించుకోవాలని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వాన్ని స్టీల్ ప్లాంట్ విషయంలో విమర్శలు చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేస్తున్న పని ఏమిటని ప్రశ్నించారు. హితవు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులుకు న్యాయం చేస్తామని నీతితప్పి చేస్తున్న పనులు సరికాదన్నారు. స్టీల్ ప్లాంట్ అమ్మడం విషయం వదిలేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 1వ తేదీన భారీ ఎత్తున విశాఖపట్నంలోని కూర్మన్నమాలెం సెంటర్‌లో భారీ ఉద్యమం చేపట్టబోతున్నామని తెలియజేశారు. అదే విధంగా ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. 1వ తేదీన జరగబోయే బహుజన ధర్నాకు ముఖ్యఅతిధులుగా బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంఛార్జ్, రాజ్యసభ సభ్యుడు రాంజీ గౌతమ్, రాష్ట్ర అధ్యక్షుడు బక్కా పరంజ్యోతి, మాజీ ఎమ్మెల్యే లక్కే రాజారావు, స్టేట్ కో%-%ఆర్డినేటర్, మాజీ డిజిపి జె.పూర్ణచంద్రరావు, సెంట్రల్ కో%-%ఆర్డినేటర్ ఎం.బాలయ్యలు హాజరౌతారన్నారు. ఈ సమావేశంలో కత్తులగూడెం ఎస్సీ పేట ప్రెసిడెంట్ ఖండవల్లి అప్పారావు, ముక్కుడుపల్లి సూర్య చంద్ర, సలాది పచ్చినెల అప్పారావు, ఖండవల్లి వీర్రాజు, కూటయ్య, బాలరాజు, శివకోటి అప్పారావు, యాదర అప్పారావు, గుల్లా ఏసు తదితరులు పాల్గొన్నార



## మహమ్మద్ షరీఫ్ ప్రమాణ స్వీకారానికి హాజరైన జమాల్ ఖాన్

ప్రజాభూమి, వి.ఆర్.పురం



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మైనారిటీ ఎమ్మెల్సీ మొహమ్మద్ అహ్మద్ షరీఫ్ ను తెలుగుదేశం పార్టీ గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారులుగా బాధ్యతలు ఇవ్వడంతో, శుక్రవారం అమరావతి సచివాలయంలో జరిగిన ప్రమాణ స్వీకార ఉత్సవానికి చింతూరు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ హాజరై శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ తో షరీఫ్ మాట్లాడుతూ నిస్వార్ధంగా సేవలందింఛి నందుకు కుగాను సేవలను గుర్తించి తనపై గురుతర బాధ్యతలు అప్పగించిందని అన్నారు. ముస్లిం మైనార్టీ ప్రజల యోగక్షేమాలు విద్యా వైద్యం పట్ల ఆర్థిక సంబంధిత వెసులుబాటు కల్పించేందుకుగాను తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. జమాల్ ఖాన్ ని కలిసిన వారిలో తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, పాలకొల్లు నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు సిలార్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్, సీనియర్ నాయకులు సుభాని పాల్గొన్నారు.

## కోటలో పిచ్చికుక్క స్వైర విహారం

ప్రజా భూమి, కామవరపుకోట



స్థానిక కొత్తూరు గంగానమ్మ గుడి ఏరియాలో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. కొత్తూరుకు చెందిన ఆరుగురిని ఈ పిచ్చికుక్క గాయపరిచింది. ఇందులో ఒక పెద్దాయన ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. పెద్దాయనను పిచ్చికుక్క తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. పిచ్చికుక్క గాయపరుస్తుందని తెలియడంతో గ్రామస్తులంతా ఆందోళన చెందుతున్నారు. స్కూలుకు వెళ్లే పిల్లలతో పాటు వృద్ధులు బయటికి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. పాఠశాలకు వెళ్లి వచ్చే చిన్నారులను ఈ పిచ్చికుక్క గాయపరుస్తుందనే భయంతో తల్లిదండ్రులు కర్రలు పట్టుకుని తిరుగుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి కుక్కలను తీసుకువచ్చి కామవరపుకోటలో వదిలారని పలువురు గ్రామస్తులు అంటున్నారు. అధికారులు స్పందించి పిచ్చికుక్కను బంధించాలని ముక్తకంఠంలో కోరుతున్నారు. మొత్తం ఆరుగురిని గాయపరచగా స్థానిక ఆసుపత్రిలో యాంటీ రాబిస్ ఇంజక్షన్ చేసి, అందులో నాలుగు సంవత్సరాల బాలుడిని తీవ్రంగా గాయపరచగా స్థానిక ఆసుపత్రిలో చికిత్స అనంతరం జంగారెడ్డిగూడెం ఆస్పత్రికి పంపించినట్లు వైద్యులు కుమార్ తెలిపారు.

## ఎండీబీఎల్ లిక్కర్ స్వాధీనం:మహిళపై కేసు నమోదు

ప్రజా భూమి, జీలుగుమిల్లి




డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు ,ఏలూరు జిల్లా వారి సంయుక్త ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల జీలుగుమిల్లి మండలంలో దిబ్బగూడెం గ్రామంలో 25 సుంకం చెల్లించని (ఎండీబీఎల్ )మద్యం సీసాలతో ఒక మహిళను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసినమని సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు తెలియజేశారు. ఈ దాడులలో ఎస్సై . వెంకటలక్ష్మి , ఎస్ ఎన్ ఎస్ సుబ్రమణ్యం , సిబ్బంది పాల్గొన్నారు.

### పిఠాపురంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సుడిగాలి పర్యటన

## పవన్ కళ్యాణ్ కి కష్టాలు చెప్పుకున్న అగ్రహారం వాసువులు





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సుడిగాలి పర్యటన చేశారు ఈరోజు రాజమండ్రి ఎయిర్పోర్ట్ నుండి బై రోడ్డు పిఠాపురం చేబ్రోలు జనసేన పార్టీ ఆఫీస్ కి వెళ్లిన పవన్ కళ్యాణ్ చేబ్రోలు నుండి బైపాస్ రోడ్డు నుండి కాకినాడ పోర్ట్ కి వెళుంటే పిఠాపురం మార్గ మధ్యలో బైపాస్ రోడ్డు పక్కన టెంట్ వేసుకొని ధర్నా చేస్తున్న ప్రజలను చూసి పవన్ కళ్యాణ్ వెహికల్ ఆపమని చెప్పి పవన్ కళ్యాణ్ . ఏంటి నీ సమస్య అని పవన్ కళ్యాణ్ టెంట్లో కూర్చున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అగ్రహారం ఒకటో వార్డు సంబంధించిన ప్రజలు మాజీ కౌన్సిలర్ అందుగులు సత్తిబాబు స్థానిక ప్రజలు పవన్ కళ్యాణ్ కి వినతి పత్రాలు ఇచ్చారు ఏంటివి అని పవన్ కళ్యాణ్ ప్రజల్ని ప్రశ్నించగా ఒకటో వార్డు సచివాలయంలో ఉద్యోగి అయిన ఫాతిమా బేగం టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో పని చేస్తూ స్థానికంగా ఉన్న ప్రజలను స్థలాల విషయంలో చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని బాధితులు అక్కడికి వచ్చిన పవన్ కళ్యాణ్ కి సమస్యలు వివరించారు తక్షణమే చర్యలు తీసుకోమని జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ కి తెలియజేసినారు

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబుకు అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్యవైశ్యుల సత్కారం

ప్రజాభూమి జగ్గంపేట

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికయిన కొత్త కొండబాబు ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఆర్యవైశ్య ప్రముఖులు ప్రతిరోజు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరిస్తున్నారు. శుక్రవారం జగ్గంపేట సుభాష్ వీధిలోగల కొత్త కొండబాబు స్వగృహంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం ఆర్యవైశ్య అధ్యక్షులు ఉమ్మడి తూర్పు గోదావరీ ఆర్యవైశ్య సంఘం వాణిజ్య విభాగం చైర్మన్ లక్కింశెట్టీ బాబులు, ఉమ్మడి తూర్పు గోదావరీ ఆర్యవైశ్య సంఘం అడిషనల్ సెక్రటరీ కాసు శ్రీనివాస్, ఉమ్మడి తూర్పు గోదావరీ ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ సూరిబాబు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.



## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

ప్రజాభూమి, వేలేరుపాడు

కార్తీకమాస సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని భూదేవిపేటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అపర్ణాంబ సమేత గౌతమేశ్వర స్వామి ఆలయం వద్ద భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. శివపార్వతుల కళ్యాణం సందర్భంగా అయ్యప్ప ఆంజనేయ స్వామి దీక్షా దారులకు బిక్ష (మధ్యాహ్నం భోజనం ), భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. వసంతవాడ గ్రామానికి చెందిన



మేడవరపు గోవర్ధన్ రావు జ్ఞాపకార్థం ఆయన భార్య కృష్ణవేణి 45 వేల రూపాయలు విలువచేసే శివపార్వతుల ఉత్సవమూర్తుల విగ్రహాలను ఆలయానికి బహుకరించారు. విగ్రహ దాతలను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు. అన్నసమారాధనలో భక్తులు విరివిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ నిర్మాణ సంకల్ప కర్త తుమ్మూరి నాగమణి, తదితరులు పర్యవేక్షించారు.

## ప్రజాసేవ నా కర్తవ్యం! పేదల డా. చప్పిడి





ప్రజాభూమి, రామచంద్రపురం.

ప్రజాసేవ తన కర్తవ్యం అని నిత్యం పేద ప్రజల సేవలో నేను సైతం ఉంటానంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పుడే వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంకటేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించబడిన సందర్భంగా కాకినాడ రూరల్ యండమూరు గ్రామ సర్పంచ్ మారెళ్ల శివ, గ్రామ ప్రజలు డా. చప్పిడి వెంకటేశ్వరరావు ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా డా. చప్పిడి మాట్లాడుతూ ప్రభుత్వం తనమీద ఉంచిన భాద్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని ప్రజలకు సేవచేయాలనే రాజకీయాలలోకి రావడం జరిగిందని ఈపదవిద్వారా అవసరమైన వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. యండమూరు గ్రామ సర్పంచ్ శివ మాట్లాడుతూ పేదల వైద్యునిగా పేదలకు ఎన్నోసేవలు చేస్తూ రాజకీయంగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేసిన డా. చప్పిడి వెంజటేశ్వరరావు కష్టానికి పార్టీ గుర్తించి పదవి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని గ్రామానికి ఆయనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని యండమూరు గ్రామంలో ఆయనకు ఎంతోమంది అభిమానులు ఉన్నారని అన్నారు భవిష్యత్తులో డా. చప్పిడి ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించి ప్రజలకు సేవచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యండమూరు 7వ వార్డు మెంబెర్ మేడిశెట్టి పాండురంగ, తెలుగుదేశం గ్రామ మాజీ అధ్యక్షులు మేడిశెట్టి విష్ణు, మేడిశెట్టి నాగరాజు, పాలేపు కామేశ్వరరావు, మేడిశెట్టి ఏడుకొండలు, చప్పిడి చంద్రరావు, పాలిక శ్రీనివాస్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలు ప్రారంబించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ.

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ కాలేజీ గ్రౌండ్ ప్రాంగణంలో ఈరోజు రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు 30 మంది ఎంపిక శుక్రవారం స్థానిక ఆర్ఆర్బి హెచ్ఆర్ కాలేజీ ప్రాంగణం మినీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి 85 మంది పాల్గొనగా 30 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ పోటీల్లో ఎంపికైన వారు డిసెంబర్ 3 నుండి 5వ తేదీ వరకు విజయవాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్ ఆర్చరీ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి పాల్గొంటారని. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జే ఎన్ ఎస్ గోపాలకృష్ణ పి లక్ష్మణరావు తెలిపారు ఈ పోటీలను పిఠాపురం మాజీ మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ



క్రీడలు అభివృద్ధికి నా వంతు నేను కృషి చేస్తానని తెలియజేస్తూ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన ప్లేయర్స్ ని ప్రకటించి బహుమతి ప్రధానం చేశారు ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా జి శివప్రసాద్ కే చిన్నబ్బాయి బి కృష్ణార్జున వ్యవ హరించారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి లక్ష్మణరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేశవరపు కృష్ణ కౌన్సిలర్లు అల్లవరపు నగేష్ కోళ్ల బంగారు బాబు నల్ల శ్రీను కొరపోల్ శ్రీను జనసేన నాయకులు మారినేటి రంగ జోగా రమణ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



సైబర్ నేరాల సంఖ్య రోజు రోజుకి పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండా లని మహిళా సంక్షేమ కార్యదర్శి కే ఉషారాణి పేర్కొన్నారు. రమణయ్య పేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. సైబర్ నేరాలలో ఎక్కువ భాగం ఆర్థిక నేరాలని ఇందు 60 శాతం నగదు మోసాలకు సంబంధించినవని అన్నారు. నకిలీ ఐడి లతో భారీ ఎత్తున సిమ్ కార్డులు కొని మోసం చేసిన వెంటనే వాటిని పక్కన పడేస్తారని అన్నారు. బ్యాంకు ఓటీపీలు, ఆన్లైన్ ఆర్థిక మోసాలు, జూదం, బెట్టింగ్, ఉద్యోగం తదితర అంశాల్లో మోసాలు జరుగుతున్నాయని అన్నారు. సైబర్ నేరాలకు అడ్డు వేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 అందుబాటులో ఉందని ఉషారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ , ఐ .ప్రసాద్ నాయుడు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు ,ఎస్. శ్రీనగేష్, చింతపల్లి సుబ్బారావు ,రవిశంకర్ పట్నాయక్, ఏసుబాబు పాల్గొన్నారు.

## వివేకానందపార్కులో ఏడాకులచెట్లు తొలగింపు

### పౌరసంఘం వినతి పై స్పందించిన డయల్ యువర్ కమీషనర్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



పక్షులువాలని చెట్లు మానవాళికి ఉపయోగం లేదని హైకోర్టు ధర్మాసనం ఇటీవల వ్యాఖ్యానం చేసింది. ఇదే విషయాన్ని డయల్ యువర్ కమీషనర్ కు గత సోమవారం నాడు ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా పౌర సంక్షేమ సంఘం తెలియజేస్తూ వివేకానంద పార్కులో ప్రజారోగ్యానికి పర్యావరణానికి హానికరంగా తయారైన ఏడాకుల చెట్లు తొలగించాలని కోరారు. వీటి పుప్పొడి రేణువులు శ్వాస కోశ వ్యాధులు ఉబ్బసం కలిగిస్తున్నాయని రోగనిరోధక శక్తి తగ్గిన వారు జబ్బు పడుతు న్నారని గర్భిణీలు గర్భ స్రావాలకు గురవుతున్న దుస్థితి వుందని పార్కు లో పిల్లలు ఆడుకునే చోట వాకింగ్ ట్రాక్ ప్రదేశాల్లో ఉన్నాయని శీతాకాలంలో వీటి దుర్గంధం భరించలేని దుస్థితిగా వున్నందున తొలగించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు కోరారు. శుక్ర వారం ఉదయం వివేకా నంద పార్కులోని ఏడాకుల చెట్లను గుర్తించి వాటిని భారీ కట్టర్ క్రేన్ల సహాయంతో సిబ్బంది తొలగించారు. డయల్ యువర్ కమీషనర్ స్పందన పట్ల రమణరాజు హర్షం వ్యక్తం చేశారు.

## యోగ భారత్ ఫౌండేషన్ సేవలు - ప్రజా ఆరోగ్యమే ధ్యేయం: రాష్ట్ర కార్యదర్శి మేకల కృష్ణ



ప్రజాభూమి శంఖవరం :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో యోగా, యోగా థెరపి ఆన్లైన్ క్లాసులు, సొరియాసిస్ తగ్గటకు మందులు,సామజిక సేవలు అందిస్తున్న సంస్థ యోగా భారత్ ఫౌండేషన్. ఈ యోగ భారత్ ఫౌండేషన్ ను యోగారత్న జ్యోతుల నాగేశ్వరరావుటగురూజీఊ 20 సంవత్సరాల క్రితం గొల్లప్రోలు నగర పంచాయతీ నందు స్థాపించడం జరిగినది.యోగా భారత్ పౌండేషన్ సేవలు గుర్చి యోగా భారత్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మేకల కృష్ణ మాట్లాడుతూ నేటికి జ్యోతుల నాగేశ్వరరావు(గురుజీ) ఆధ్వర్యంలో యోగా మరియు యోగాథెరపి కార్యక్రమాన్ని మన ప్రాంతం వారి కోసం ప్రతిరోజు మొదటి క్లాసు ఉదయం 5-00 గంటల నుండి గం.06-45 నిమిషాల వరకు, రెండవ క్లాసు ఉదయం 9-00 గంటల నుండి 10-00 గంటల వరకు ఆన్లైన్ క్లాసులు నిర్వహించబడుతున్నాయని,దీని కారణంగా ఎంతోమంది తగు ఆరోగ్య ప్రయోజనాలను పొందుతున్నారని, యోగా నేర్పడమే కాకుండా యోగా థెరఫీ ద్వారా ప్రతి మనిషిలోని ఉన్న అంతర్గత ప్రధాన అవయవాలు పనితీరు మెరుగుపరచడం జరుగుతుందని,యోగా చేసే ప్రతి సాధకుడు లో శారీరక రుగ్మతలను,మానసిక రుగ్మతలను రూపుమాపడానికి యోగాభ్యాసం ఎంతగానో పనిచేస్తుందని,ఇప్పటికే యోగా ఆన్లైన్ క్లాసుల్లో వివిధ దేశాలకుచెందినవారు,మనదేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రా లకు చెందినవారు యోగా అభ్యాసకులు గా ఆన్లైన్ క్లాసులు ద్వారా లబ్ధి పొందుతున్నారని, తద్వారా వారు పూర్తి ఆరోగ్యవంతులు అవుతున్నారని మేకల కృష్ణ అన్నారు.యోగా, యోగా థెరపి అన్ లైన్ క్లాసుల పట్ల అసక్తి గల వారు 2024,డిసెంబరు 1వ తేదీ ఆదివారం రాత్రి 8-00 గంటలకు జరిగే ఆన్లైన్ క్లాసు ద్వారా నూతన సభ్యుల పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నట్లు అయితే ది:02-12-2024వ తేది సోమవారం ఉదయం 05-30 గంటల నుండి జరిగే యోగా మరియు యోగాథెరపి ఆన్లైన్ క్లాసుల్లో కొత్తవారు జాయిన్ అవ్వడానికి అవకాశం ఉన్నదని,కావున ప్రతి ఒక్కరు యోగా ఆన్లైన్ క్లాసులో జాయిన్ అయ్యి పరిపూర్ణమైన ఆరోగ్యం పొందాలని ఇతర వివరాలకు యోగా భారత్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గురూజీ జ్యోతుల నాగేశ్వరరావు పోన్(90320 95977)లో సంప్రదించాలని మేకల కృష్ణ కోరారు.

## నాయీ బ్రాహ్మణుల సంక్షేమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో భారీ కార్తిక వన సమారాధన

### కుల మతాలకు అతీతంగా జరిగిన వన సమారాధనలో సుమారు 1500 మంది

ప్రజాభూమి గోకవరం

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామ సమీపంలో ఉన్న మామిడి తోటలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమ సంఘ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్తిక వన సమాధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 1500 వందల మంది వరకు పాల్గొన్నట్లు సంఘ సభ్యులు పేర్కొన్నారు ముందుగా ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో వివిధ ఆటల పోటీలు అందర్నీ ఆకట్టుకున్నాయి చిన్నారులకు ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించగా పెద్దలకు ప్రత్యేక పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు సుమారు 20 సంవత్సరాల నుండిఈ కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు అదే రీతిలో ఈ సంవత్సరం భారీ ఏర్పాట్లతో వర సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశామని సంఘ సభ్యులు తెలిపారు కులమతాలకు అతీతంగా ఈవనసంతర్పణ కార్యక్రమం జరగడం విశేషమని చెప్పారు ఈ కార్యక్రమంలోనాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘ కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు, సానాపల్లి బాపిరాజు, అధ్యక్షులు, సోనాయిల నాగేశ్వరరావు, కార్యదర్శి, మల్లు వలస రాంబాబు, కోశాధికారి, గన్ రెడ్డి సుబ్బు, కార్యవర్గ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..





ప్రజాభూమి
కాకినాడ

# మొక్కుబడిగా నగర పంచాయతీ సమావేశం

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశం శుక్రవారం మొక్కుబడిగా నిర్వహించారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ గండ్రేటి మంగతాయారు అధ్యక్షతన నగర పంచాయతీ సాధారణ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో అజెండాలో అభివృద్ధి పనులకు సంబంధించిన అంశంలు చేర్చలేదు. దీంతో నగర పంచాయతీ డిసెంబరు నెలకు సంబంధించిన నిధుల జమ, ఖర్చుల వివరములు చదివి సమావేశాన్ని ముగించేశారు. చర్చకు ఎటువంటి అంశంలు లేకపోవడంతో సమావేశం 5 నిమిషంల లోపే ముగిసింది. 3 వ వార్డ్ కౌన్సిలర్ తమ వార్డులో అభివృద్ధి పనుల నిర్మాణంలో జాప్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. దీనిపై ఏఈ ప్రభాకర్ వివరణ ఇస్తూ త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ రవికుమార్, వైస్ కౌన్సిలర్లు తెడ్లపు అలేఖ్య రాణి, గంధం నాగేశ్వరరావు, కౌన్సిలర్లు గండ్రేటి శ్రీరామచంద్రమూర్తి, గంధం నాగేశ్వరరావు, బెందుకుర్తి సత్తిబాబు, సింగం నాగేశ్వరరావు, గొల్లపల్లి అచ్యుతాంబ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గొల్లప్రోలులో రుద్ర సహిత చండీ హెూమం

ప్రజాభూమి, గొల్లప్రోలు



కార్తీకమాసం సందర్భంగా గొల్లప్రోలు లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం రుద్ర సహిత చండీ హెూమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి పెదబాబీ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి 108 మంది పుణ్య దంపతులచే రుద్ర సహిత చండీ హెూమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం 5-30 గంటలనుండి ఆలయ ప్రాంగణంలో కోటి దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో సదరు పూజా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా చైర్మన్ బాబీ కోరారు.

# రామలింగేశ్వర స్వామికి మాస శివరాత్రి పూజలు

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శివాలయంలో రామలింగేశ్వర స్వామి వారికి మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు, పండిత బృందం ముందుగా మహాగణపతి పూజ, పుణ్యాహవాచన, సూర్య నమస్కారాలు, మహన్యాస పారాయణ, రుద్రహెూమం, మహా మృత్యుంజయ హెూమం, 21 రకాల ద్రవ్యాలతో.. 11 రుద్రాలతో స్వామివారికి విశేష అభిషేకం, సౌభాగ్య స్త్రీలచే సహస్రనామ కుంకుమార్చన,వివిధ రకాల పుష్పాలతో స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి నీరాజన, మంత్ర పుష్పాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ముదునూరి ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులకు వనభోజనం

దివ్యాంగులతో కలిసి వనభోజనం చేసిన ముదునూరి

# త్వరలో మురళీకృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు

ప్రజాభూమి శంఖవరం:





కార్తీక మాసంలో కులాల వారీగా వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం చూస్తున్నాం. కానీ దానికి భిన్నంగా ప్రత్తిపాడు వైసిపి నేత మురళీ కృష్ణంరాజు మానసిక దివ్యాంగులకు, దివ్యాంగులకు వనభోజనాలు ఏర్పాటు చేసి తాను కూడా వారితో కలిసి భోజనం చేసి వారితో ఆప్యాయంగా గడిపారు. వివరాల్లోకి వెళితే ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం గ్రామంలో గల శాంతి వర్ధన ప్రత్యేక వికలాంగుల ఆశ్రమ పాఠశాల నందు పలువురు మానసిక వికలాంగులు, దివ్యాంగులు ఆశ్రమం పొందుచున్నారు. నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి శుక్రవారం కార్తీకమాసం పురస్కరించుకుని దివ్యాంగులకు వనభోజనాలు ఏర్పాటు చేశారు. మురళీకృష్ణంరాజు వారితో కలిసి భోజనం చేసి, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముదునూరి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మానసిక వికలాంగుల పట్ల ప్రతి ఒక్కరూ ఆదరణ చూపాలని, ఈ అవకాశం దేవుడిచ్చిన వరంగా భావిస్తానని, పిల్లల మానసిక వికాసానికి కృషి చేస్తున్న శాంతి వర్ధిని సిబ్బంది సేవలు అభినందనీయమని అన్నారు. త్వరలోనే ముదునూరి మురళీకృష్ణం రాజు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నానని, ఈ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజల కష్టాల్లో పాలుపంచుకుని వారికి అండగా నిలుస్తానని తెలిపారు. ఇటీవల నియోజకవర్గంలో ముదునూరి చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలపే కార్యకర్తలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి అప్పారావు, దడాల సతీష్,బొబ్బిలి వెంకన్న, తాటిపాక కృష్ణ,రాయుడు రాజు, ఈగలరాఘవ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కాట్రావులపల్లి లో జనసైనికులు వివాహం

ప్రజా భూమి జగ్గంపేట

జగంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో జనసేన కార్యకర్త జన సైనికుడు షేక్ రెహమాన్ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్.. ఈ కార్యక్రమం లో కాట్రావులపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు సుంకర శ్రీనివాస్,దినేష్,ఎల్లపు దొరబాబు, రాజనాల శ్రీను, మొగిలి గంగాధర్, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ, గంధం శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు.



# పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రారంభోత్సవం కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాభూమి, పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం లో స్థానిక సుర్యారాయ విద్యానంద గ్రంధాలయం మీటింగ్ హాల్ నందు పిఠాపురం ప్రింట్ ,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైనపిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ యూనియన్ ప్రారంభో త్సవ కార్యక్రమం స్థానిక మాజీ MLAతెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి SVSN వర్మ చేతుల మీదగా యూనియన్ లోగోను ఆవిషరించి ప్రారంభించారు. అనంతరంఈ యూనియన్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ కొండేపూడి శంకర్రావు ప్రెసిడెంట్ గా రాయుడు శ్రీనుబాబు సెక్రెటరీగా వేగన్యూస్ శ్యాం ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్‌గా బళ్ళ సురేష్జాయింట్ సెక్రెటరీగా రాయుడు శ్రీను ట్రెజరర్‌గా కొమ్మనాపల్లి రామకృష్ణ సలహాదారునిగా అల్లవరపు నగేష్ లుసభ్యులుగా యాడ్ర వీర వెంకట సునీల్ కుమార్ కొయ్యల ఫణీంద్ర సాయి దడాల సత్తిబాబు అంచూరి లక్ష్మణ స్వామి బర్రె చిన్నబ్బాయి దాసరి కామేశ్వరరావులను పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులగా పాత్రికేయుల ఎన్నుకోగా నేడుఆ కార్య వర్గ సభ్యులు బాధ్యతలను స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు అంతఃకరణ శుద్ధితోనిర్వహిస్తామని దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. ఈసందర్భంగా svsn వర్మ మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల పిఠాపురంలో జర్నలిస్టులు ఐక్యం గా పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రారంభించి మరి చరిత్ర సృష్టించారు అని, నిరంతరం సమాజంలోని సమస్యలను వార్తలుగా వ్రాసేవిలేఖర్లకు సమస్యలు ఉంటాయని వారి సమస్యల పరిష్కారానికి తను కృషిచేస్తామని ,జర్నలిస్టులకు వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.

యూనియన్జిప్రెసిడెంట్ రాయుడు శ్రీనుబాబుమాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా స్వప్రయోజనాలను పక్కనపెట్టి నిరంతరం ప్రజాలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలని, ప్రజా సమస్యలపై తన కలంతో గళాన్ని వినిపిస్తూ ప్రజాస్వామ్యన్ని మానవీయ విలువలను పరిరక్షిస్తూ నిజాలను నిర్భయంగా వ్రాస్తూ నిస్వార్ధమైన జీవనం గడుపుతూ జర్నలిస్టులు ముందుకు సాగాలని, సంస్థలు వేరైనా పాత్రికేయులందరూ ఒకటేనని ఒకే కుటుంబమని అందరం ఐక్యంగా ముందుకు సాగాలని ,ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని నిజాయితీగల జర్నలిస్టులకు చట్టం రక్షణ కల్పించాలి అని పిఠాపురం నియోజకవర్గం లో జర్నలిస్టుల సంక్షేమానికి ఆత్మగౌరవానికి ఎలాంటి భంగం వాటిల్లకుండా ఈ పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ కృషి చేస్తుంది అని నిబద్ధత నిజాయితీగల ప్రతి జర్నలిస్టుకు ఆ జర్నలిస్టు కుటుంబానికి ఈ అసోసియేషన్ నిరంతరం అండగా ఉంటుంది అని తెలిపారు.

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నా కుటుంబానికి అండగాశ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 వేలు ఆర్ధిక సాయం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం అప్పన్నపాలెం గ్రామంలో గంట సత్యనారాయణ కుమారుడు సంజు తీవ్ర క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వీరిది నిరుపేద కుటుంబం. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. తాను ఇదే వ్యాధితో మూడు సంవత్సరాలుగా బాధ పడుతున్నాడు. వీరు తిప్పని హాస్పిటల్ లేదు, వైద్యం కోసం చూపించని డాక్టర్స్ లేరు. విళ్ళ దగ్గర ఉన్న డబ్బులు అయిపోవడం జరిగింది. దాతలు సహకారం కోసం ఎదురుచూస్తున్నా తరుణంలో ఈ విషయం తెలుసుకున్న తన 10 వ తరగతి చదువుకున్న మిత్రులు, సి. రాయవరం కాలనీ వాసులు కలిపి 38 వేలు సేకరించడం జరిగింది. దానికి అదనంగా శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (యన్.ఎస్.ఆర్) 12 వేలు రూపాయలు తన సొంత డబ్బులు కలిపి మొత్తం 50 వేలు రూపాయలు హీరో అక్కినేని నాగచైతన్య (యువసామ్రాట్) పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు ఆ కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు నూకరాజు , గ్రామ యువత ఈపు రాము , శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు లోవు స్వరూప్, మారేటి సింహాద్రి, యనమల నాగదుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు. ఆపద అనగానే వారి వంతు సహకారం అందించిన గ్రామస్తులకు, తన పదోవ తరగతి స్నేహితులకు శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటుకున్నారు.

# ఐలాజ్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి




ప్రజా భూమి ప్రత్తిపాడు

ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్,(ఐలాజ్)మొదటి రాష్ట్ర మహాసభ 2024,డిసెంబర్ 8 తేదీన కాకినాడ జిల్లా అన్నవరం,శ్రీ శేషాద్రి సదన్ లో జరుగుతుంది. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల ప్రయోజనాలు కాపాడడంలోనూ, ప్రజల హక్కులను కాపాడడం లోనూ ఐలాజ్ ముందుంటుంది. కోర్టులలో ప్రాక్టీసు చేస్తున్న న్యాయవాదులకు సౌకర్యాలు- ప్రయోజనాలు కల్పించాలని , న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని, న్యాయవిద్య చదువుతున్న విద్యార్థులకి కనీస వసతులు కల్పించాలని, మానవ హక్కుల కోసం- పౌర హక్కుల కోసం పోరాడే న్యాయవాదులపై ప్రభుత్వాలు నిరంకుశ నల్ల చట్టాలు ప్రయోగించడాన్ని ఆపాలని,న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐలాజ్ పిలుపునిస్తోంది .60 సంవత్సరాలు పైబడిన న్యాయవాదులకు ప్రతీనెలా పెన్షన్ ఇవ్వాలని , జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇవ్వాలని , మహిళా న్యాయవాదులకు సరైన సదుపాయాలు కల్పించాలని, వారిపట్ల వివక్ష చూపకూడదని,బార్ కౌన్సిల్- బార్ అసోసియేషన్లలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం వుండాలని డిమాండ్ చేస్తుంది.

# ఘనంగా నందోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో కార్తీక బహుళ త్రయోదశి గురువారం సందర్భంగా అరట్లకట్ట శ్రీ భ్రమరాంబా సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో నందోత్సవం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అర్చకులు కొంతేటి శివ శర్మ, పిఠాపురం పాదగయ ఆలయ అర్చకులు కోట వీర వేంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రదోషకాలంలో నందీశ్వరునికి అభిషేకం అనంతరం ఉమా జ్యోతిర్లింగార్చన , నందిఉత్సవం ,దీపాలంకరణ సేవ,సహస్ర నామార్చన నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ జరిగాయి. భక్తులు యావన్మంది ఈకార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులు అయ్యారు. కార్యక్రమంలో యరమాటి సతీష్, సానా వీరబ్రహ్మం,ధారా రాజు,కృష్ణంరాజు, సుబ్బు,సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి 15వ వార్డ్ కౌన్సిలర్ సుంకర రాంబాబు అనుచరులతో కలిసి బైక్ ర్యాలీ...

## వైసీపీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం రెడ్డి ని కలిసిన సుంకర రాంబాబు





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో 15 వ వార్డ్ కౌన్సిలర్, వైసీపీ నాయకులు సుంకర హైమావతి రాంబాబు తన అనుచరులతో కలిసి శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకర హైమావతి రాంబాబు మాట్లాడుతూ ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్ నుండి కిర్లంపూడి వరకు సుమారు 100 మంది అనుచరులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం వైసీపీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి ని , ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరాడ రాజు,పోతుల రాజు, తాళ్లపూడి వీరబాబు,పెకేటి ప్రకాశం,రెడ్డి బాబులు,వంగలపూడి రమణ, లోగిస్ వీరబాబు, మజ్జి ప్రకాష్,ఎస్.సత్తిబాబు, ఎన్ దుర్గాప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజమే లక్ష్యం

## తుని లో రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ

ప్రజా భూమి తుని



పాఠశాలలు ,వాటి పరిసర ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తుల రహిత వాతావరణం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది దీనిలో భాగంగా పాఠశాలకు 100 గజాల లోపు ప్రాంతంలో సిగరెట్టు పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై నిషేధించిన సంగతి తెలిసిందే. అదేవిధంగా విద్యాసంస్థలు వాటి పరిసరాలు పొగాకు రహిత ప్రాంతాలుగా ఉండేలా కార్యక్రమాలు చేపడుతుంది. ఇందులో భాగంగా.. తుని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్లో టొబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్ హేమలత... చైర్మన్ సుర్ల గంగు నాయుడు ఆధ్వర్యంలో దూమపానం వద్దు...జీవితమే ముద్దు ప్లకార్డులు పట్టుకొని విద్యార్థినిలు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ధూమపానం వలన కలిగే అనర్ధాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బంది. మరియు స్కూల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధి చెందాలంటే యువత అవసరం. జేవిఎస్ భాస్కర్. సీఈవో ఇన్స్పైర్ ఫౌండేషన్.

ప్రజాభూమి కోటనందూరు



దేశం అభివృద్ధి చెందాలంటే యువత అవసరం అని ఇన్స్పైర్ ఫౌండేషన్ సీఈవో జేవిఎస్ భాస్కర్ విద్యార్థులకు బోధించారు. ఈ మేరకు కాకినాడ జిల్లా, కోటనందూరు మదర్ విద్యాసంస్థలలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. మదర్ విద్యాసంస్థల్లో చదువుకున్న భాస్కర్ కు అదే సంస్థకు రెండోసారి వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. చైర్మన్ పి నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ పి ఆనంద్ సాయిలను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ భారతదేశంలో యువత ఎక్కువగా ఉందని, ఈ యువతకు సరైన మార్గం చూపితే దేశం ముందంజలో ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఏదో ఒకటి సాధించాలనే కృషి పట్టుదల ఉంటే పై స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందని, ఈ రోజులలో సెల్ ఫోన్లు, టీవీలకు అతుక్కుపోయి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని తెలియజేశారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను మర్చిపోకూడదని తెలియజేస్తూ, ఈ సమాజానికి ఏదో ఒక మంచి చేయాలనే తాపత్రయం ప్రతి యువకుడికి ఉండాలని అన్నారు. అనంతరం భాస్కర్ ని హెడ్ మాస్టర్ కే నాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి లోవరాజు, ఛాయా, ఎం ఎన్ వి మోహన్, ఏవి నాగేశ్వరరావు, ఎల్ పృధ్వి, వివిఎన్ఎల్ఎస్ కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్యలో నాసా కాంటెస్ట్ విద్యార్థులకు కిట్స్ పంపిణీ!

ప్రజాభూమి, రామచంద్రపురం.




రామచంద్రపురం పట్టణంలో గల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ ను రాయవరం ఎంఈఓ రామలక్ష్మణమూర్తి చేతుల మీదుగా అందజేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నాసా కాంటెస్ట్ కు శ్రీచైతన్య విద్యాసంస్థలు ప్రతి సంవత్సరం కొన్ని ప్రయోగాలు పంపడం ఆనవాయితీగా కొనసాగుతుంది. అదే స్ఫూర్తితో రామచంద్రపురం శ్రీ చైతన్య పాఠశాల యందు 24 మంది విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో రెండు ప్రయోగాలు రూపొందించారు. ఇందులో భాగంగా శుక్రవారం 24మంది చిన్నారులకు నాసా కిట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి రాయవరం ఎం.ఈ.ఓ రామలక్ష్మణ మూర్తి ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు నాసా కిట్స్ అందజేశారు అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించే ఇటువంటి పోటీ పరీక్షలకు చిన్నారులు పోటీ పడడం చాలా ఆనందదాయకంగా ఉంద న్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. రాము మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమాలకు శ్రీ చైతన్య యాజమాన్యం ఎప్పుడు ముందుటూ విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ భాగ్యరాజు, సి.ఇంచార్జ్ చారి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ వ్యాధిగ్రస్తులకు ఏఎన్ఎం సత్యవేణి భోజన సదుపాయం ఏర్పాటు!





ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం లెప్రషి కాలనీలో జరిగిన డి పి ఎం ఆర్ కేసెస్ కౌన్సిలింగ్ లో భాగంగా వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్రంలో వేరుపల్లి సచివాలయంలో ఏఎన్ఎం గా పనిచేస్తున్న సత్యవేణి 30 మంది వ్యాధిగ్రస్తులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ పేరమెడికల్ ఆఫీసర్ మాధవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని తలచి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సత్యవేణిని ఈసందర్భంగా అభినందించారు తన 30 సంవత్సరాల సర్వీస్ లో ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం ముందుకు వచ్చి లెప్రసీ పేషెంట్లకు ఇటువంటి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు .అదేవిధంగా రిటైర్డ్ డిపిఎమ్ఓ గొల్లపల్లి కృష్ణ మాట్లాడుతూ పదవీ విరమణ పొందినా మీకు సేవలు చేయటంలో ఎప్పుడూ ముందుంటామని ఎప్పుడు ఏఅవసరం వచ్చినా ఫోన్ చేస్తే మీకు కావాల్సిన వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడానికి నేను, నాతోటి రిటైర్డ్ డిపిఎం కృష్ణారావు సిద్ధంగా ఉంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో వేరుపల్లి సచివాలయం సిబ్బంది పాల్గొని ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సత్యవేణి ఈసంధర్భంగా అభినందించి ఆమెను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మేము కూడా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలిపారు.

## కుయ్యేరులో ఆర్ అండ్ బి వనసంపద దోచుకుపోతున్నారు!

- అనుమతి లేకుండా పచ్చని చెట్లు నరికివేత కేసునమోదు.
- అగంతుకుల సమాచారంతో కదిలిన యంత్రాంగం.
- కలపలోడుతో ఉన్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్న అధికారులు.
- గొల్లపాలెం పోలీస్ స్టేషన్ కు తరలింపు.





ప్రజాభూమి, రామచంద్రపురం.

ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపుల గల పచ్చని చెట్లను అగంతకులు అనుమతులు లేకుండా దోసుకుపోతున్నారు. దీంతో శుక్రవారం చెట్లునరికి ట్రాక్టర్ పై లోడ్ చేస్తున్న విషయం గమనించి ఒక అగంతకుడు సమాచారంతో ఆర్ అండ్ బి అధికారులు రంగంలో దిగారు. వివరాల్లోకెళ్తే కాజులూరు మండలం కుయ్యేరు గ్రామ పంచాయతీ పరిధిలో యానాం -ద్రాక్షారామం ఆర్ అండ్ బి ప్రధాన రహదారికి ఇరువైపులా కుయ్యేరు నుండి ఉప్పుమిల్లి శివారు గొప్ప రేవు వంతెన వరకు ఇరువైపులా ఉన్న పచ్చని చెట్లు ఆహ్లాదకరమైన వాతావరణంతో నిత్యం రహదారి సోధకులకు నీడనిచ్చి సేధతీర్చుకొనేలా ఉపయోగపడతాయి.సుమారు 20 సంవత్సరాల పైబడి ఉన్న ఇక్కడ చెట్లుపై కొందరు మాటువేసి అనుమతులు లేకుండా విచక్షణారహితంగా నరికి కొట్టుకుపోతున్నారు. ఈ తరుణంలో శుక్రవారం అగంతుకుల మాఫియా యాదాప్రకారం చెట్లు నరికి ట్రాక్టర్ పైకి ఎగుమతి చేస్తుంటే ఆదారి వెంబడి వెళుతున్న ఒకవ్యక్తి పరిస్థితి గమనించి కాజులూరు మండల తహసీల్దార్ శివకుమార్ కి, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో స్థానిక రెవెన్యూ ,ఆర్ అండ్ బి అదికారులు రంగంలోకి దిగి కలపలోడుతో ఉన్న ట్రాక్టర్ నుంచి స్వాదీనం చేసుకుని గొల్లపాలెం పోలీస్ స్టేషన్ కు అప్పగించారు . దీంతో గొల్లపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా కోర్పు సాయి తేజ పుట్టినరోజు వేడుకలు.

ప్రజాభూమి గండేపల్లి



కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ పుట్టినరోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు సాయి తేజ అభిమానుల మధ్య మండల కేంద్రమైన గండేపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి నేతలు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు.అనంతరం అభిమానులు నాయకులు సాయి తేజకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గండేపల్లి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు వెలమాటి కాశి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు మా ప్రియతమ యువ నేత కోర్పు సాయి తేజ పుట్టినరోజు వేడుకలు అభిమానులు నాయకులు మధ్య ఘనంగా నిర్వహించుకున్నామని ఆయన నిండు నూరేళ్లు మరెన్నో పుట్టినరోజులు జరుపు కొని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులతో అధిరోహించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొరుగు పని స్టేషన్ ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని భవన సముదాయాలను గుర్తించడం పై రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టండి.

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




పొరుగు పని స్టేషన్ల ఏర్పాటు కోసం అణువైన స్థలాన్ని, భవన సముదాయాలను గుర్తించడంపై రెవెన్యు అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ దృశ్య మాధ్యమ సమావేశ మందిరం నుంచి డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులతో జెసి ఎస్.చిన్న రాముడు, డిఆర్వో టీ. సీతారామ మూర్తి, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేసే విధానంలో హర్డ్ వర్క్ విధానంలో కాకుండా స్మార్ట్ వర్క్ విధానంలో పనితీరులో మార్పు రావాలన్నారు. ఆ క్రమంలో మనం పనిచేసే ప్రదేశాల్లో, ప్రభుత్వ, ప్రవేటు భవనాల్లో సౌకర్య వంతం గా ఉండే వర్క్ స్పేస్ కూడిన ప్రాంతాలను గుర్తించి నివేదిక అంద చెయ్యాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అర్బన్ ప్రాంతంలో, సమీప మండలాల్లో, రూరల్ మండల కేంద్రాలలో తగిన భవన సముదాయాలు లేదా వర్క్ ప్లేసెస్ ను గుర్తించి నిర్ణీత పట్టికలో అందచెయ్యాల్సి ఉంటుందన్నారు. ఇందు కోసం అనుకూలంగా ఉండే వాటినీ మాత్రమే గుర్తించాల్సి ఉందనీ, ప్రభుత్వ భవనాలు, మహిళా సమైఖ్య, ఎంపిడివో కార్యాలయాలు, సచివాలయ భవనాలు, ఇతర ప్రభుత్వ శాఖల భవనాలు, ప్రవేటు వ్యక్తుల భవనాలు కూడా గుర్తించాలని సూచించారు. ప్రాధాన్యతా క్రమంలో తొలుత రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, ఇతర మునిసిపల్ ప్రాంతాలు, రెండవ ప్రాధాన్యతా క్రమంలో పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఉండే మండల కేంద్రలలో, మూడో ప్రాధాన్యతా రూరల్ మండల ప్రధాన కేంద్రాలు అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయా పొరుగు పని స్టేషన్ల లో 24 గంటలు విద్యుత్ సరఫరా, హై స్పీడ్ ఇంటర్నెట్, కార్పొరేట్ ఆఫీసు వసతులు కల్పించడం ద్వారా వర్క్ ఫ్రమ్ హెూమ్ చేసుకునే సౌలభ్యం కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తద్వారా అటు కార్పొరేట్ సంస్థల కు వ్యయం తగ్గటం, ఇటు ప్రభుత్వానికి ఆదాయం సమకూరడం ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత లు తహసీల్దార్లు వర్చువల్ ద్వారా పాల్గొన్నారు. కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతా రామ మూర్తి , జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్ , సహాయ సంచాలకులు ప్రదీప్ కుమార్లు పాల్గొన్నారు.

## సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ వి ఎమ్ గోడౌన్ పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ప్రతి నెలా చేపట్టే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ వి ఎమ్ లు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ గోడౌన్ శుక్రవారం సందర్శించినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక ఎఫ్ సి ఐ గోడౌన్ లో ఉన్న ఈ వి ఎమ్ గోడౌన్ ను కలెక్టర్ , రాజమండ్రీ ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్ తో కలిసి సందర్శించడం జరిగింది.
ఈ సంధర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఈవిఎమ్ లు భద్రపరచిన గోడౌన్ సందర్శించి, తనిఖీలు చేపట్టడం , సంబంధిత రిజిస్టర్ లో సంతకాలు చెయ్యడం జరిగిందన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో పొలైన బ్యాలెట్ యూనిట్స్ పార్లమెంటు నియోజక వర్గాల, అసెంబ్లి నియోజక వర్గాల వారీగా ఈవిఎమ్ యూనిట్ ( బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్) నిరంతర సీసీ కెమెరాల ప్రత్యక్ష పర్యవేక్షణ లో స్ట్రాంగ్ రూమ్ లలో ఉంచడం జరిగిందన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించడం జరిగిందని, అనంతరం రిజిస్టర్ లో సంతకాలు చెయ్యడం జరిగింది.కలెక్టర్ వెంట ఈవిఎమ్ నోడల్ అధికారి రాజమండ్రీ ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, అర్బన్ తహసిల్దార్ పి హెచ్ జి ఆర్ పాపారావు, రెవిన్యూ , భద్రత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం బస్టాండ్ వద్ద ఐ ఈ సి స్టాల్ ప్రారంభం

**హెచ్.ఐ.వి ఎయిడ్స్", సుఖవ్యాధులు మరియు టి. బి వ్యాధులపై అవగాహన**

**- డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కె ప్రకాష్ బాబు**

**- జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ అధికారి వసుంధర**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినం 1వ తేదీ డిసెంబర్ ప్రతీ సంవతరం ప్రజలకు అవగాహన కల్పించేదుకు అనేక కార్యక్రమములు నిర్వహించడము జరుగుతోందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి కె ప్రకాష్ బాబు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద హెచ్.ఐ.వి ఎయిడ్స్", సుఖవ్యాధులు మరియు టి. బి వ్యాధులపై అవగాహన కల్పించేందు ఒక సమాచార ప్రచార కేంద్రమును ఐ ఈ సి స్టాల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కె ప్రకాష్ బాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినము సందర్భంగా జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమములు మరియు "హెచ్.ఐ.వి ఎయిడ్స్" పై విస్తృత ప్రచారము వైద్య ఆరోగ్య శాఖ వారు చేస్తున్నారని తెలియజేస్తూ యువత "హెచ్.ఐ.వి ఎయిడ్స్" వ్యాది పట్ల అవగాహన మెలగాలని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాను "హెచ్.ఐ.వి ఎయిడ్స్" రహిత జిల్లాగా చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డా ఎన్ వసుంధర మాట్లాడుతూ, ఈ కార్యక్రమాలలో బాగంగా జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో 29 వ తేదీ మరియు 30 వ తేదీ రెండు రోజుల పాటు ప్రజలకు " ఈ కార్యక్రమములో సంతకల సేకరణ కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రకాష్ బాబు, సెక్రెటరీ, జిల్లా న్యాయ సేవ సదన్, వారు మరియు డా. ఎన్. వసుందర, ప్రారంబించారు. 30వ తేదీనాడు సాయంత్రం 3 గంటలకు ప్రభుత్వ ఆర్ట్స్ కళశాల (అటానమస్) ప్రాంగణములో ట్రాన్స్ జెండర్లకు మరియు హెచ్.ఐ.వి భాదిత మహిళాలకు వారి కుటుంబ సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని అనంతరం కొవ్వొత్తులతో ప్రదర్శన ఉంటుందని, డిసెంబర్ 1వ తేదీన ప్రభుత్వ ఆర్ట్స్ కళశాల (అటానమస్) సమావేశా మందిరములో ఉదయం ఉదయం 9 గంటలకు సమాజంలో వివక్షత తగ్గించే లక్ష్యంతో హెచ్.ఐ.వి బాదిత పిల్లలు, వారి కుటుంబ సభ్యులు, ట్రాన్స్ జెండర్లు మరియు జిల్లా అధికారులతో కలిపి సామూహిక అల్పాహారము చేసే కార్యక్రమము నిర్వహిస్తామన్నారు.
జిల్లాలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమములో ఉత్తమ సేవలు అందించిన వారికీ జనపీకతో పాటు ప్రశంస పత్రములు అతిదుల చేతులమీదుగా అందిస్తామని, అనంతరం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సిబ్బందితో, విద్యార్థిని విద్యార్ధులతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో డా. జ్యోతి కిరణ్, ఎయిడ్స్ కంట్రోల్ ప్రతినిధి బాలాజీ, ఏ. ఆర్. టి సిబ్బంది, ఐ.సి.టి.సి, డి.ఎస్.ఆర్.సి, సిబ్బంది స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## విరాట్ పోతులూరి వీరబ్రహ్మం పందిట్లో భారీ అన్న సమారాధన

ప్రజాభూమి జగ్గంపేట

జగ్గంపేట గ్రామంలో పల్లపు వీధిలో ఉన్న జగద్గురు విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 87వ వార్షికోత్సవ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం స్వామివారి సన్నిధిలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా సంఘ సభ్యులు కొమ్మోజు సత్యనారాయణ మాట్లాడుతూ నేటితో బ్రహ్మంగారి మహోత్సవాలు ముగియను ఉన్నాయని చివరి రోజు శుక్రవారం రాత్రి బ్రహ్మంగారి ఆఖరి సమాధి ఘట్టం , అదేవిధంగా అఖండ దీపారాధన కార్యక్రమం ఉందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామివారి ఆశీస్సు లు పొందాలని కోరారు. అనంతరం రాత్రి రెండు గంటలకు స్వామి వారి నిమర్జనం కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర పాపారావు. ముదపాక రమణ. నాగభూషణం. వరదా సురేష్. కొమ్మోజు శివకుమార్.వరదా ప్రసాద్. గామగుల రఘు.తదితరులు పాల్గొన్నారు





## పాలకుల దగాకోరు విధానాలను ప్రతిఘటించడమే అమరులకు నివాళి

ప్రజాభూమి, రాజమహేంద్రవరం,



ప్రజలను కార్పొరేటు దోపిడీ, భూస్వామ్య పెత్తనం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలను ప్రతిఘటిస్తూ ప్రాణాలను అర్పించిన విప్లవకారుల ఆశయాలను సాధించే మార్గంలో ప్రజలను సన్నద్ధం చేయడం కోసమే నవంబర్ మాసమంతా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలను నిర్వహించడం జరుగుతున్నదని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తెలిపారు. శుక్రవారం రాజమండ్రిలోని అంబేద్కర్ భవన్లో పిడిఎస్యు విజృంభణ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన అమరవీరుల సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా వచ్చిన వీరాంజనేయులు మాట్లాడుతూ.. బ్రిటిష్ వలస పాలన నుండి భారతదేశాన్ని, ప్రజలను విముక్తి చేయడానికి ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, ద్వారబంధాల చంద్రయ్య తదితరులు పోరాడి ప్రాణాలర్పించారన్నారు.బ్రిటిష్ పాలన నుంచి అధికారాన్ని బదలాయించుకున్న గాంధీ, నెహ్రు, పటేల్ లాంటి వారు ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. విదేశీ దోపిడీ రద్దు కాలేదని దున్నేవాడికే భూమి పంచలేదన్నారు. ప్రజలందరికీ కూడు, గూడు, విద్య, ఆరోగ్యం లభించడం లేదన్నారు. ప్రపంచ జనాభాలో రెండో స్థానంలో ఉన్న భారతదేశం, ప్రజల అభివృద్ధిలో 112 స్థానంలో ఉందన్నారు. మోదీ ప్రభుత్వం ప్రజల అసంతృప్తిని పక్కదోవ పట్టించడానికి మతతత్వం ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెత్తనానికి వ్యతిరేకంగా ఉద్భవించిన ప్రాంతీయ పార్టీ లౌకిక పార్టీ,లౌకిక అయినా తెలుగుదేశం కేంద్రంలోని బిజెపితొ కూటమి కట్టి చంద్రబాబు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశాడు అన్నారు. మోది విధానాలకు వ్యతిరేకంగా గొంతు విప్పిన మేధావులను ,ప్రజాస్వామిక వాదులను అక్రమ కేసులో ఇరికించి దశాబ్దాల పాటు జైల్లో బంధిస్తున్నారని ,ఎన్డీఏ కూటమిలో చేరడం ద్వారా చంద్రబాబు ఈ విధానాలకు వత్తాసు పలికాడని అన్నారు. 100 రోజుల పాలన ప్రజల సమస్యల మీద ఒక్క అడుగు కూడా పడలేదన్నారు. ప్రజల అసంతృప్తిని పక్కదోవ పట్టించడానికి తిరుపతి లడ్డు దళిత హెూం మంత్రి మీద పవన్ విమర్శలు వంటి చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విధానాలను ప్రజలందరూ వ్యతిరేకిస్తూ,తమ సమస్యల మీద ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, మడికి సత్యం, డి సురేష్ ,పి డి ఎస్ యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, మహిళ సంఘం నాయకురాలు నిరీక్షణ, డాన్ శ్రీను పాల్గొన్నారు.



ప్రజాభూమి



## ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలో వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో ప్రతినెల 1వ తేదీ మెగా ఉచిత మెడికల్ క్యాంపును రంగనాయకులు, తెలుగుదేశం పార్టీ అభిమాన సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, గ్యాస్ ట్రబుల్, మోకాళ్ళ నొప్పులకు , సయాటికా, మలబద్ధకం ,నిద్ర లేకపోవడం, కిడ్నీ స్టోన్స్, సంతానం లేకపోవడం వంటి సమస్యలకు ప్రముఖ వైద్యులచే ఉచిత పరీక్షలు చేసి,మందులు కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. అలాగే పక్షపాతము ,కామెర్లకు, క్యాన్సర్ కు , ప్రత్యేక చికిత్స చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## ఎంత పని చేసావ్ చంటి సినిమా నిర్మాత అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు

ప్రజా భూమి, లక్కి రెడ్డి పల్లి



ఎంత పని చేసావ్ చంటి , సినిమా నిర్మాత పి. జిలాన్ ఖాన్ లక్కిరెడ్డిపల్లి లోనినామాల గుట్ట పైన శుక్రవారం అయ్యప్ప మాలదరణ భక్తులకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మత సామరస్యం చాటారు. ఇందులో గురుస్వాములు వెంకటేష్, గంగయ్య, గురుస్వామి గంగరాజు, బుజ్జి గురుస్వామి, శ్రీకాంత్ స్వామి లు అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పి జి కే జ్యువెలర్స్ మరియు ఎంత పని చేసావ్ చంటి సినిమా నిర్మాత పి. జిలాన్ ఖాన్ వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి దీవెనలు ఉండాలని ఆశీర్వదించారు. అంతే కాదు దాతలు సాకారంతో ప్రతి సంవత్సరం నామాల గుట్ట పై కార్తీకమాసం మొదలుకొని సంక్రాంతి వరకు భిక్ష చేస్తుండడం అభినందనియమని అన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

### - జిల్లా మలేరియా అధికారి మనోరమ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల అర్బన్ పరిధిలోనినగరిగుట్ట,జయ మ్మ కాలనీ లో జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆధ్వర్యంలో ఫ్రైడే-డ్రైడే సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది పర్యటించారు.ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించి, ఆశా కార్యకర్తల నిర్వహిస్తున్న లార్వా సర్వే ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపూత లు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని, ఎవ్వరికైనా మలేరియా నిర్ధార ణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చెయ్యాలని,ప్రజలకు దోమకాటు వల్ల వచ్చువ్యాధు ల గురించి అవగాహన కల్పించాలని, తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించాలని, పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలి అని శ్రీమతి. మనోరమ అన్నారు. కార్యకమములో సబ్ యూనిట్ అధికారిసిద్దయ్య,ఎమ్.పి.హెచ్.ఈ.ఓ. శంకర్ రెడ్డి ఆరోగ్య కార్యకర్తలు, చిలకమ్మ, సునీత ఆశా కార్యకర్తలు పద్మావతి, రమీజా, రామాంజుల మ్మ పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం ఎంపీడీవో బదిలీ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



నిందలు మోపి మంత్రిగారి ఆదేశాలతో ఎంపీడీవోని తప్పించి కొత్త ఎంపీడీవోని నిలిపారు. ఎంపీడీవో డబ్బులు తీసుకొని మినీ గోకులాలు మంజూరు చేశారని ఆరోపణలు మోపడం సబబు కాదు అని మినీ గోకులం లబ్ధిదారులు అన్నారు శుక్రవారం నాడు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎంపీడీవో కు పదివేలు,15000 రూపాయలు లంచం తీసుకొని గోకులం షెడ్లు వైసిపి వారికి ఇచ్చినారు అని చెప్పడంపై మండలంలోని 25 మంది గోకులం లబ్ధిదారులు వచ్చి ప్రెస్ మీట్ పెట్టి మీ రాజకీయాల కోసం మమ్మల్ని పావుగా వాడుకోవద్దు అని చెప్పుతు మేము ఎంపీడీవో కు డబ్బులు ఇవ్వలేదు అని ఏ గుడి దగ్గరికి అయినా వచ్చి ప్రమాణం చేస్తామని సవాల్ చేసినారు మీరు చేస్తారా టిడిపి ఇన్చార్జ్ బాలసుబ్రమణ్యం ద్వారా వచ్చినవి ప్రతి ఒక్కరు తెలుగుదేశం వారు మా మీద ఎంక్వయిరీ చేయండి అని లబ్ధిదారులు చెప్పడం జరిగింది మినీ గోకులం లబ్ధిదారులందరూ సగానికి పైగా పనులు ప్రారంభం చేసి ఉన్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో గోకులం లబ్ధిదారులు లక్ష్మీరెడ్డి, నాగరాజు,ఓబులేసు,భాస్కర్ నాయక్,సునీత,కె.వెంకటసుబ్బమ్మ,ఎం వెంకటసుబ్బమ్మ ,లలితమ్మ,దివ్య రేఖ,రమిత బి,పుల్లయ్య,గిరిధర్,సుభద్ర,శ్రీ కల,సుప్రజ,పలుకూరి సుధామణి,పలుకూరి వెంకటేశ్వర్లు, అదిలక్ష్మమ్మ,పి సుబ్బయ్య ,సావిత్రమ్మ,జి మస్తాన్,సునీత, బోడే వెంకటరమణ ,కే .రామసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన

### - ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనదని ప్రిన్సిపాల్ యో గా ం జ నే య ు ల ు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండడమే సరైన నివారణని తెలియజేశారు. అనంతరం సిహెచ్ఓ శంకరమ్మ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి రావడానికి కారణాలను విశ్లేషిస్తూ, విశృంఖల శృంగారము, అనాగరిక అలవాట్లు, వైద్యుల నిర్లక్ష్యం, వీటన్నిటిలో మన యొక్క బాధ్యత ఎలా ఉండాలో వివరించారు. సిహెచ్ఓ కళావతి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి భారిన పడిన వ్యక్తులను ఎలా ప్రేమించాలో, గౌరవించాలో తెలియచేశారు. ఈ వ్యాధి అంటురోగము కాదని, అది అంటించుకునే వ్యాధి అని తెలియజేశారు. అనంతరం డాక్టర్ సి. మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ జలుబు, మలేరియా వంటి వ్యాధులు ఒక వారము లేదా నెల రోజులలో నయమవుతాయి కానీ ఎయిడ్స్ వ్యాధి జీవితాంతం అనుభవించవలసిందని కనుక అవగాహన చాలా ముఖ్యమని తెలియజేశారు. తదుపరి రంగోలి కార్యక్రమం ద్వారా ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి, లెక్చరర్ షఫివుద్దీన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్న పేరూరు సోమశిల ముంపు బాధితులను ఆదుకోండి

### మంత్రికి వినతి పత్రం అందజేసిన టిడిపి యువ నాయకుడు రఘురాం రెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెటుబడుల శాఖ మంత్రి, అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి ని రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అద్వీరం లో గురువారం ఒంటిమిట్ట లో ఒంటిమిట్ట మండలానికి చెందినతెలుగుదేశం యువనాయకులు దున్నుతల రఘురాం రెడ్డి కలిశారు. వారికి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసి ఘనంగా సత్కరిం చారు. పెన్న పేరూరు గ్రామం సోమశిల ముంపు గురైనది గత ప్రభుత్వం లో పట్టించుకోని పాపాన పోలేదు, వైకాపా ప్రభుత్వ హయాములో పెన్న పేరూరు గ్రామంలో భూములు ఆక్రమణకు గురయ్యాయని వారికి వినతిపత్రం అందజేశారు. రఘురాం రెడ్డి మాట్లాడుతూ పెన్న పేరూరు గ్రామం సోమశిల ముంపు గురించి అధికారులకు ఎన్నోసార్లు విన్నవించామని, వారు పట్టించుకోలేదని వారికి తెలిపామ న్నారు. ఇప్పుడు మీరైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లి పెన్న పేరూరు గ్రామానికి న్యాయం చేయండి అని కోరడం జరిగిందన్నారు. పెన్న పేరూరు గ్రామం పరిధిలో ఓబులేసు కోన దగ్గర ప్రభుత్వ భూమి సుమారు 100 ఎకరాలు గత వైసిపి ప్రభుత్వం లో కబ్జాకు గురి అయినదని, దీనిపై విచారించి కబ్జాకు గురైన భూమిని పేన్నపేరూరు గ్రామ ప్రజలకు, భూమిలేని పేదలకు పట్టాలు ఇవ్వాల్సిందిగా మంత్రిని కోరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## రైతులకు సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందజేయాలి

ప్రజాభూమి పులివెందుల టౌన్



రైతు సేవా కేంద్రాల వారిగా నిర్దేశించిన డ్రిప్పు, తుంపర సేద్యాల లక్ష్యాలను పూర్తి చేయాలని పిడి వెంకటేశ్వర రెడ్డి సూచించారు శుక్రవారం స్థానిక మినీ సెక్రటేరియట్ లోని ఉద్యాన అధికారి వారి కార్యాలయం లో ప్రాజెక్ట్ డైరెక్టర్ రైతు సేవా కేంద్రం సహాయకులకు సమక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడి వెంకటేశ్వరరెడ్డి , వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఏడి ప్రభాకర రెడ్డి,ఉద్యాన అధికారి రాఘ వేంద్రారెడ్డి, పులివెందుల మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి, లింగాల మండల వ్యవసాయాధి కారి రమేష్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నకారు 5 ఎకరముల లోపు కలిగిన రైతులకు 90 శాతం రాయితీతోరూ 2.18 లక్షల రూపాయల వరకు,5 ఎకరముల నుండి 10 ఎకరముల లోపుగల రైతు లకు 70 శాతం రాయితీతో 3.46 లక్షల రూపాయల వరకు డ్రిప్పు పరికరాలను అందిస్తుందన్నారు అలాగే 55 శాతం సబ్సిడీతో తుంపర సేద్యం పరికరాలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఆసక్తి కలిగిన రైతు లు తమ సమీప రైతు సేవా కేం ద్రాల లోని సహాయకుల ద్వారా నమోదు చేసుకోవాలని తెలియ జేశారు. ప్రస్తుతం రబీ సీజన్ క్రాప్ బుకింగ్ ప్రారంభం అయినందున రైతు లు సాగు చేసిన పంటను నమోదు చేసి సదర రైతులకు పంటల బీమా పై అవగాహన కల్పించాలని తెలియజేశారు.

## ప్లాస్టిక్ రహిత గండి క్షేత్రం గా తీర్చిదిద్దుతాం

### - ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, చక్రాయపేట

పాపాగ్ని నది పరిరక్షణ మరియు పర్యావరణాన్ని కాపాడుకొనుటకు ప్లాస్టిక్ రహిత గండి క్షేత్రంగా తీర్చి దిద్దుతామని గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం గండిక్షేత్రం లోని పలు దుకాణాలకు నోటీసులు జారీ చేశారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు వాడరాదని అన్నారు. టెంకాయలు అమ్మే దుకాణాలు, పూలు అమ్మే దుకాణాలు, తినుబండారాలు అమ్మే దుకాణాలు, ఆట వస్తువులు అమ్మే దుకాణాలకు ఆయన నోటీసులు జారీ చేశారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ కవర్లు కాకుండా, క్లాత్ కవర్లు, బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే వాడవలెనని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించినచో మొదటిసారి 2000 రూపాయలు , రెండవ సారి 5000 రూపాయలు జరిమానా విధిస్తామని అన్నారు. మూడవసారి నిబంధనలు ఉల్లంఘించినచో సదరు దుకాణాన్ని సీజ్ చేసి దేవస్థానం వారు స్వాధీనం చేసుకుంటారని తెలిపారు. ఈ విషయమై ప్రత్యేకంగా నలుగురు అధికారులను నియమించి పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ రహిత గండిక్షేత్రం గా తీర్చిదిద్దడమే లక్షంగా పర్యవేక్షిస్తామని ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం జీవిత బీమా సంస్థ పట్ల అవగాహన కల్పించాలి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రభుత్వ ఉద్యోగులకు అంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా సంస్థ పట్ల మరింత అవగాహన కల్పించాలని సంస్థ శాఖాధిపతి రెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. జోన్-2 పర్యటనలో భాగంగా, గురువారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏ.పీ.జి.ఎల్.ఐ. కార్యాలయంలో సంచాలకులు వారు తనిఖీలు నిర్వహించారు. పాలసీదారులకు ఋణలు క్లెములు పరిష్కరించడంలో కార్యాలయ సిబ్బంది పనితీరుపై అభినంధించారు. ఈ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలపై ప్రభుత్వ ఉద్యోగులకు మరికొంత అవగాహన కల్పించమని సూచించారు. సమీక్షలో భాగంగా రాష్ట్ర సహాయ సంచాలకులు ఎ.అర్.కే.నాయుడు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏ.పీ.జి.ఎల్.ఐ. కార్యాలయపు ఉపసంచాలకులు జి.ఫణి కుమారి, పర్యవేక్షకులు మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావ సభ కరపత్రం విడుదల

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో రమణయ్యాపేట ఎపి ఐ ఐ సి కాలనీలో హైందవ శంఖారావసభ కరపత్రం విడుదల ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డా.రాంజీ , మరియు డా.రమేష్ చే ఆవిష్కరించబడింది. గృహ సంపర్కం ద్వారా అనేక గృహములలో కరపత్రం అందజేసి స్కాన్ చేయించి మద్దతుగా రిజిస్ట్రేషన్ శుక్రవారం చేసారు . దేశం స్వాతంత్ర్య ము పొంది 77 సంవత్సరాలయినా హిందువులకు మాత్రం తమదేవాలయాలు తాము నిర్వహించుకొనే స్వతంత్రత నేటికీ రాలేదని హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కోసం రక్షణ మరియు సమాజసంరక్షణ కోసం జనవరి 5,2024 న విజయవాడలో జరుగనున్న హైందవ శంఖారావం మహాసభ కి హిందువులం దరూ మద్దతు పలకవలసినదిగా కాకినాడ జిల్లా హైందవ శాఖారావం కన్వీనర్ రవి శంకర్ పట్నాయక్, హైందవ శంఖారావం నగర కన్వీనర్ రెడ్నంరాజా, నగర టోలి సభ్యులు జిల్లాసహా కార్యదర్శి జి .ఉదయ భానోజి రావులు తెలిపారు .సుమారు కోటిమంది హిందువులచే మద్దతుగా రిజిస్ట్రేషన్ లు చేయించడం లక్ష్యం గా ఇంటింటికీ వెళ్లి రిజిస్ట్రేషన్ లు చేస్తున్నామన్నారు .లక్ష్య సాధన కై వి. హెచ్.పి, ఆర్.ఎస్.ఎస్.,బి.జే.పి,సేవా హారతి,వివిధ క్షేత్రాలు నాయకులు హిందూసంఘాలు కలసి పనిచేస్తున్నాయి.

## బాలికలపై హింస లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలి




ప్రజాభూమి పులివెందుల టౌన్

బాలికలపై హింస లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలి అని ఐసీడీఎస్ సిడిపిఓ శ్రీలత అన్నారు శుక్రవారం స్థానిక నేషనల్ అకాడెమి ఆఫ్ కన్స్ట్రక్షన్, న్యాక్ ట్రైనింగ్ సెంటర్ లో సీడాప్ ఆధ్వర్యం లో కొత్తగా ప్రారంభించబడిన ఫైల్డ్ ఇంజనీర్- ఆర్ ఏ సి ధబ్ల్యు శిక్షణ కార్యక్రమం లో భాగంగా లింగ ఆధారిత హింస నిర్మూలన గురించి సిడిపిఓ శ్రీలత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణార్థులకు లింగ ఆధారిత హింస గురించి, సమాజం లో లింగ వివక్ష గురించి, ఇంట్లో, కార్యాలయాలలో లింగ వివక్ష, హింస గురించి తెలియజేశారు అంతే కాకుండా స్త్రీలను గౌరవించటం వారిని సమానం గా ఎలా చూడాలి అనే అంశం పై వివరించారు. ఈ కార్ర్యమంలో లో న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ , సెంటర్ ఇన్చార్జి చెన్నకేశవ, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రొహిబిషన్,ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం నిర్వహించిన ద్విచక్ర వాహనాల వేలం పాటలో ప్రభుత్వానికి 54 వేల రూపాయలు ఆదాయం సమకూరిందని జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి రవికుమార్ కుమార్ తెలియజేశారు స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో 3 ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించడం జరిగిందని, ఒక్కొక్కరు 2000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాట లో పాల్గొన్నారని ఆయన తెలిపారు మూడు ద్విచ క్ర వాహనాలకు 54070 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సీఐ చెన్నారెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ చేసిన ఎఫ్ సి ఎన్

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు 758 మందికి క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక పోరుమామిళ్ల లోని ఓ.ఎల్.ఎఫ్. ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలు మహబూబ్నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ పాఠశాల రంగసముద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న బాల, బాలికలకు మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బాల అంకిరెడ్డి, సంస్థ ప్రతినిధులు ఎల్. ప్రసాదరెడ్డి, జి శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొని వారి చేతుల మీదుగా దుస్తులు అందజేశారు. సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహకరంగా చదువులో రాణించాలనే ఉద్దేశంతో పండుగ సమయాలలో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు,ప్రధానోపాధ్యాయినీఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వ ఐటిఐ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి
### -ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘం డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని శ్రీకంఠాపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ ఐటిఐలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.అదే విధంగా కళాశాలలో అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయాలన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థిలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే రూ.4 లక్షల వితరణ
### -పనులు పరిశీలించిన వ్యక్తిగత కార్యదర్శి

ప్రజాభూమి,హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేయనున్న భారీ ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ.4 లక్షల వితరణ గావించారు. దేవాలయ ప్రాంగణంలో 43 అడుగుల ఏకశిలా ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించి పనులు ముమ్మురంగా ఇందుకోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సుమారు రూ.4 లక్షల విలువ చేసే స్వామివారి పీఠం రాయి వితరణ చేశారు. విగ్రహ ఏర్పాటు పనులను శుక్రవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు చైర్మన్ వైసీ చంద్రశేఖర్, ట్రస్టు సభ్యులు రాయల్ గోపాల్, కిషోర్, శిల్పి అశోక్ గుడియార్, తెలుగుదేశం నాయకులు బేవినహళ్లి ఆనంద్ కుమార్, హనుమంతు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ముద్దిరెడ్డిపల్లి విద్యార్థి
### -అభినందించిన ఉపాధ్యాయ బృందం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి గోకుల్ చరణ్ నాయక్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి వాలీబాల్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సుధామణి, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలీలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. అలాగే 9వ తరగతి విద్యార్థి శ్రీ చరణ్ జాతీయస్థాయికి గ్రాప్లింగ్ అన(కుస్తీ) పోటీలకు ఎంపికై ఈనెల 18 నుండి 20 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లో జరిగిన జాతీయ పోటీలలో పాల్గొన్నట్లు, రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో అనంతపురంలో జరిగిన పోటీలలో శోభన్ 8 వ తరగతి ఎనిమిదో తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయిలో పాల్గొని రెండవ స్థానం సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన ఈ ముగ్గురు క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధామణి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సురేష్, కుమార్ స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ ప్రకాష్, ఇతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అభినందించారు.ఈ విద్యార్థులకు గ్రామ పెద్దలు సహాయ సహకారాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### -అవగాహన సదస్సులో న్యాయవాదులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రస్తుతం సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని న్యాయవాదులు పేర్కొన్నారు. శుక్రవారంస్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో"సామాజిక మాధ్యమాల దుర్వినియోగం- యువతపై సైబర్ నేరాల ప్రభావం" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ.రాజశేఖర్, అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ జి. శ్రీనివాసరెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ జీ. ఆర్. సిద్ధూ, మాజీ అదనపు గవర్నమెంట్ ప్లీడర్ సుదర్శన్, న్యాయవాదులు సంతోషికుమారి, కళావతిలు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి యువత సైబర్ నేరాలపై అవగాహన, అప్రమత్తత కలిగి ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు వచ్చే నిరుపయోగ లింకులను టచ్ చేయడం ద్వారా అనేక ప్రమాదాల బారిన పడతారన్నారు. "డిజిటల్ అరెస్ట్" పేరుతో సైబర్ నేరగాళ్లు సృష్టించే ప్రలోభాలను, పన్నాగాలను ధైర్యంగా తిప్పి కొట్టాలన్నారు. విద్యార్థి, యువత తమ వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యశోదా దేవి, హేమా మారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బీ.నరసింహులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు. పాల్గొన్నారు.




# మీకు ఓటు వేయకపోతే.. డివిజన్ ప్రజల్ని పట్టించుకోరా...?

- మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం
- 40వ డివిజన్ లో స్వతంత్ర అభివృద్ధి గెలిచారని.. వివక్ష చూపుతారా..?
- సీఎం చంద్రబాబు సహకారంతో ప్రాధాన్యత వారిగా సమస్యలు పరిష్కరిస్తా

ప్రజాభూమి, అనంతపురము



వైసీపీకి ఓటు వేయలేదన్న కారణంతో... 40వ డివిజన్ పై కక్ష కట్టి.. గత నాలుగేళ్లుగా ఒక పని కూడా చేయలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం భాగంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు, అధికారులతో కలిసి ఆయన గురువారం ఉదయం 40వ డివిజన్ ఆజాద్ నగర్ లో పర్యటించారు. ఇంటింటికి వెళ్తూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, ఇళ్ల పట్టాలు, త్రాగునీరు వంటి సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత నాలుగేళ్లలో ఇక్కడ ఒక అభివృద్ధి పని కూడా జరగలేదన్నది ప్రజలు చెబుతుంటే ఆశ్చర్యం వేసిందన్నారు. దీనికి ప్రధానమైన కారణం గత మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని ఓడించి... స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న శ్రీలక్ష్మిని గెలిపించారన్నది స్పష్టంగా అర్థమవుతోందన్నారు. కనీసం డ్రైనేజీ సమస్యలు కూడా పరిష్కరించకపోవడం.. ఒక తట్టెడు మట్టి కూడా తీయక పోవడం సరైంది కాదని ఎమ్మెల్యే అన్నారు. ఇక్కడ ఇళ్ల పట్టాలతో పాటు ఇతర సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతల లక్ష్మీ నరసింహులు, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, వాల్మీకి డెవలప్మెంట్ ఫెడరేషన్ స్టేట్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, దత్తాత్రేయ కమిటీ ఆలయ చైర్మన్, టిడిపి నాయకుడు నలబోలు మధుర రాయల్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ భాష, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కార్పొరేటర్లు రాజారావు, సరిపూటి రమణ, గుర్రం నాగభూషణం,సరళ, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్ బాబు, మహిళా నాయకురాలు వడ్డే భవాని, తెలుగుదేశం పార్టీ నాయకులు వన్నూరప్ప, ఈడిగా నాగభూషణం, కనుమ చౌడయ్య, నెట్టెం బాలకృష్ణ, టైలర్ సీనా, సిరిశాల రాంబాబు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో నిందితుడు అరెస్ట్
### కేసును ఛేదించిన పోలీసులను అభినందించిన ఎస్పీ రత్న.

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని కొండూరు గ్రామ ఎస్సీ కాలనీలో ఈనెల 27వ తేదీన భార్యను భర్త రాజశేఖర్ కిరాతకంగా చెప్పిన విషయం విధితమే. డి.ఎస్.పి మహేష్ ఆధ్వర్యంలో హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ ,లేపాక్షి ఎస్ఐ నరేంద్ర నేతృత్వంలో పోలీసు సిబ్బంది హత్య కేసులో నిందితుడిని చాక చక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు నిందితుడి వివరాలను పోలీసులు వెల్లడించారు. వారు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొండూరు ఎస్సీ కాలనీకి చెందిన ఈశ్వరమ్మతో లేపాక్షి కి చెందిన టైలర్ రాజశేఖర్ కు 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. అయితే తన భార్య ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకొందన్న నేపముతో ఈనెల 27వ తేదీన ఉదయం నాలుగున్నర గంటల సమయంలో గొంతు కోసి దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. హిందూపురం రూరల్ సి ఐ జనార్ధన్ ఆధ్వర్యంలో ఎస్సై నరేంద్ర కేసు నమోదు చేశారు. ఎస్సై తన సిబ్బందితో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో లేపాక్షి గ్రామ శివారులో హత్య నిందితున్ని అరెస్టు చేశారు. అతని నుండి రక్తపు మరకలు గలిగిన కత్తి, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. హత్య కేసును త్వరితగతిన ఛేదించిన డి.ఎస్.పి మహేష్, హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర తో పాటు ఈ కేసులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న అభినందించారు.

## ఎస్ఆర్ఐటి విద్యార్థుల ఉద్యోగ జాతర
### టిసిఎస్ కంపెనీలో 138 మందికి ఉద్యోగాలు







ప్రజాభూమి,పుట్లూరు.

బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం నందు ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ( అటానమస్) ఇంజనీరింగ్ కళాశాలలోని 2025 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ కు చెందిన 138 మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టీసీఎస్ లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు.138 మందిలో ఇద్దరికి ప్రైమ్ ఆఫర్ తో ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.9 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు వచ్చాయి. డిజిటల్ ఆఫర్ తో 21 మందికి సంవత్సరానికి రూ.7 లక్షల ప్యాకేజ్ తో, నింజా ఆఫర్ తో 115 మందికి సంవత్సరానికి రూ. 3 లక్షల ప్యాకేజ్ తో ఉద్యోగ అవకాశాలు వచ్చినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాశాలలో ఎక్కువ శాతం ఉద్యోగ అవకాశాలు పొందడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం అందించిన ఫీజు రీయంబర్స్మెంట్ ద్వారా చదువుకొని ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఎక్కువమంది ఉన్నారన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలి అంటే చదువే మార్గమన్నారు. ఉద్యోగాలు సాధించిన వారిని మరి కొంతమంది విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదరికానికి చదువు అడ్డు కాదని కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రముఖ గ్లోబల్ ఐటి సేవల కంపెనీలలో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేసింది.విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు ఉద్యోగం సాధించడానికి కృషి చేసిన ఎస్ఆర్ఐటి యాజమాన్యానికి మరియు బోధకులకు ధన్యవాదాలు తెలిపారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చిన తమకు కళాశాల యాజమాన్యం చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకొని ఉన్నత స్థాయికి తీసుకొచ్చినందుకు రుణపడి ఉంటామన్నారు.

## ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు

ప్రజాభూమి తిరుపతి



రేణిగుంట విమానాశ్రయం నుండి శుక్రవారం తిరుగు ప్రయాణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు లభించింది. తిరుపతి జిల్లా నారావారిపల్లెలో సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియల ప్రక్రియలు పూర్తిచేసుకుని శుక్రవారం ఉదయం 11.05 గంటలకు విమానాశ్రయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రికి డిఐజి షిమోషి బాజ్ పేరు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, జెసి శుభం బన్సల్, ఎమ్మెల్యేలు చంద్రగిరి పులివర్తి నాని, శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి, సత్యవేడు కోనేటి ఆది మూలం, నగరి భాను ప్రకాష్, సూళ్లూరుపేట నెలవల విజయశ్రీ, పూతలపట్టు మురళి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ చక్రవర్తి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, శ్రీధర వర్మ, అధికారులు సాదర వీడ్కోలు పలికారు.

## లేపాక్షి ఆలయ హుండీ ఆదాయం 7,71 లక్షలు.



ప్రజా భూమి , లేపాక్షి

శిల్పకళా రామంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయంలో శుక్రవారం జరిగిన హుండీ లెక్కింపులో ఆలయానికి 7,71 527 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమా దనందన్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నరసింహ సింగ్, ఆలయ కార్య నిర్వహణాధికారి నరసింహమూర్తి తెలిపారు. ఉదయం 11 గంటలకు హుండీ లెక్కింపు ప్రారంభమైంది. సాయంకాలం వరకు హుండీ లెక్కింపు కొనసాగింది. ఆరు నెలలకు సంబంధించి హుండీ ఆదాయం 7,71,527 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, పి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, రమానందన్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## వైకాపా మీడియా కోఆర్డినేటర్ గా ప్రణయ్ రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ గా సడ్లపల్లి ప్రణయ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నియోజక వర్గ వైకాపా ఇన్ ఛార్జ్ దీపికా వేణు రెడ్డి నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. ఇప్పటికే ప్రణయ్ రెడ్డి వైసీపీలో మీడియా కో-ఆర్డినేటర్ గా కొనసాగుతుండగా మరో సారి ఆయనకే పార్టీ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ గా అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ, తనను మరోసారి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ గా నియమించడం పట్ల నియోజకవర్గ ఇన్చార్జి దీపిక, నాయకులు వేణు రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం
### -ఆయుర్వేద వైద్యులు అనూరాధ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజలు సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంతేబిదనూరు ఆయుర్వేద వైద్యులు అనూరాధ పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉన్నత పాఠశాల విద్యార్థులచే "దేశ్ కా ప్రకృతి పరీక్షన్" యాప్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు అనూరాధ మాట్లాడుతూ, ప్రజలు సమతుల్యంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అప్పుడే ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రకృతికి అనుగుణంగా ఎలాంటి ఆహారం తీసుకోవాలి, వ్యాయామం, జీవనశైలి తదితరు అంశాల గురించి వివరించారు. యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని ఒక వ్యక్తి ప్రకృతికి అనుగుణంగా ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలి, ఎంతసేపు వ్యాయామం చేయాలి, జీవనశైలి అంశాలను సులభంగా తెలుసుకోవచ్చని చెప్పారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677